# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 197, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -12 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## తొలిసారి ఆ గ్రామంలో ఎన్నికల పండుగ



మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వాట్ తాలూకాలోని వాగ్దారి గ్రామం గ్రామంలోని 190 మంది ఓటర్లు స్థానికంగానే ఓటు గ్రామ ప్రజలు తొలిసారిగా తమ గ్రామంలో ఓటు వేయనున్నారు

## లెబనాన్‌లో సమాధుల కింద హిజ్బుల్లా భారీ సొరంగం.. గుర్తించిన ఇజ్రాయెల్..



లెబనాన్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులు సరిహద్దుకు 1.5 కిలోమీటర్ల దూరంలో సమాధుల కింద భారీ సొరంగ నిర్మాణం అందులో కమాండ్ కంట్రోల్ రూములు, తుపాకులు, రాకెట్ లాంచర్లు ధ్వంసం చేసినట్టు పేర్కొన్న ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్

## అయోధ్య రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం.. ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు



న్యూఢిల్లీ : సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డారు. అయోధ్యలోని రామ మందిరం సహా హిందూ ఆల యాలను లక్ష్యంగా చేసుకొని హెచ్చరికలు జారీ చేశారు. నవంబర్ 16, 17 తేదీల్లో ఆలయాలపై దాడి చేస్తామంటూ హెచ్చరించాడు.

## మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తోంది: కేటీఆర్



- కాంగ్రెస్ మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని విమర్శ
- కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందన్న కేటీఆర్
- బీఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడి

# బాబు మార్క్ బడ్జెట్... రెండూ చూసుకుంటూ !




- ఈసారి ప్రవేశపెట్టే బడ్జెట్ డిసెంబర్ జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి ఉంటుంది
- అది 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉండొచ్చు
- ఈ బడ్జెట్ ని ఫుల్ మీల్స్ గానే తీసుకుని రాబోతున్నారు
- బడ్జెట్ ప్రవేశపెట్టే వేళకు పోలవరానికి ప్రపంచ బ్యాంక్ ఆసియన్ బ్యాంక్ నిధులు
- ఈ బడ్జెట్ ద్వారా కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటినీ బ్యాలెన్స్ చేసేలాగానే చూస్తుంది

అమరావతి : దాదాపుగా ఆరున్నరేళ్ల తరువాత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ని ప్రవే శపెట్ట బోతోంది. 2018లో పూర్తి బడ్జెట్ ని ప్రవేశపెట్టిన మిగతా..2లో

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై బడ్జెట్ ప్రసంగంలో మంత్రి ఏమన్నారంటే..?



2లో

- మహిళా శిశు సంక్షేమానికి 4 వేల కోట్ల నిధుల కేటాయించిన ప్రభుత్వం
- తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామన్న మంత్రి
- పేదరికంతో రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కావొద్దని వ్యాఖ్య
- దీపం పథకంతో ఏటా మూడు సిలిండర్లు.. 5 లక్షల మందికి లబ్ధి

## మోదీ ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా.. సిద్దరామయ్య సవాల్



- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిద్దరామయ్య సర్కారుపై మోదీ తీవ్ర ఆరోపణలు
- ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందన్న ప్రధాని
- ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ వాడుకుంటోందన్న మోదీ
- ఆరోపణలు నిరూపించకుంటే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని కర్ణాటక సీఎం డిమాండ్

## అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకపోతే రాజీనామా చేయండి: జగన్ పై షర్మిల విసుర్లు



2లో

- నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గైర్హాజరైన జగన్
- ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళతాననడం అర్థరహితమన్న షర్మిల
- పిచ్చితనాన్ని పక్కనబెట్టి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని హితవు

అమరావతి : ఇవాళ్టి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ సభకు గైర్హాజరయ్యారు. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు మిగతా..2లో

## మూసీ వివాదంపై బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు సీఎం రేవంత్ కొత్త స్కెచ్..

# సెంటిమెంటును పండిస్తున్నారా..?




- మూసీ పునర్జీవనం కాంగ్రెస్ బీఆర్ఎస్ ల మధ్య పొలిటికల్ వార్ గా మారింది
- హైదరాబాద్ కేంద్రంగా సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్, బీజేపీ అగ్ర నేతలు విమర్శల దాడి
- సీఎం రేవంత్ పాల్గొన్న మూసి పునర్జీవ సంకల్ప యాత్రతో రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెరిగింది
- మూసి పునర్జీవ సంకల్ప పాదయాత్రతో కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడు పెంచింది

హైదరాబాద్ : ఆరు నూరైనా మూసీ నది పునరుజ్జీవం కోసం ముందుకు వెళతామని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆ దిశలో వడివడిగా అడుగులు వేస్తున్నారు. యాదాద్రి జిల్లాలో మూసి పునర్జీవ సంకల్ప పాదయాత్రతో కాంగ్రెస్ మిగతా..2లో

## ఆ పదవులు వేరే వాళ్లకు ఇవ్వండి! : కేటీఆర్‌కు మంత్రి పొన్నం సవాల్



- బీఆర్ఎస్ అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలన్న మంత్రి
- బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు ఉందా? అని నిలదీత
- సమగ్ర కుటుంబ సర్వే ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదన్న మంత్రి

## మేం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తే... మోదీ రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు: రేవంత్ రెడ్డి



- మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఓడించాలని సీఎం పిలుపు
- మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారన్న సీఎం
- దేశంలో ఉన్నవి మోదీ వర్గం... గాంధీ వర్గమని వ్యాఖ్య

# కేసీఆర్ ని కాపీ కొడుతున్న జగన్!

- గజ్వేల్ ఎమ్మెల్యేగా అయినా కేసీఆర్ ఎంట్రీ అసెంబ్లీలో ఉండాలి కదా అనేది ఇక్కడ కీలకాంశం!
- తెలంగాణలో వరుసగా రెండుసార్లు సీఎంగా ఉన్న కేసీఆర్
- ఇప్పటివరకూ ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టలేదు
- ప్రజా సమస్యలపై బలంగా ప్రశ్నిస్తామని భయపడే ఆ హోదా ఇవ్వడం లేదని జగన్
- తెలంగాణలోనూ, ఇటు ఏపీలో రెండు విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నారు



రెండు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లోనూ ఇప్పుడు ఓ కామన్ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఇందులో భాగంగా... రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రతిపక్ష నేతలు ప్రజాసమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి హాజరుకావడం లేదు. మిగతా..2లో

# తొలిసారి ఆ గ్రామంలో ఎన్నికల పండుగ

నాందేడ్: మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు దాటినా కొన్ని ప్రాంతాల్లో ఇంకా వెనుకబాటుతనం కనిపిస్తుంది. ఈ కోవలోకే వస్తుంది మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వాట్ తాలూకాలోని వాగ్దారి గ్రామం. ఈ గ్రామంలో 300 జనాభా ఉంది. భూ రెవెన్యూ మ్యాప్‌లో ఈ గ్రామం పేరు కూడా లేకపోవడంతో ఇన్నాళ్లూ ఈ గ్రామానికి చెందిన వారు తమ గ్రామంలో ఓటు వేయలేకపోయారు. తాజాగా ఈ సమస్యకు పరిష్కారం దొరికింది. దీంతో గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు కానుంది. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ?గ్రామ ప్రజలు తొలిసారిగా తమ గ్రామంలో ఓటు వేయనున్నారు. ఇప్పటి వరకు ఈ గ్రామంలోని ఓటర్లు సమీపంలోని పోలింగ్ కేంద్రమైన జలధారకు వెళ్లేవారు. వీరు ఇక్కడికి చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టేది. అయితే అడవి గుండా వెళ్లాల్సిన రావడంతో క్రూర మృగాల భయం వారిని వెంటాడేది. తాజాగా కిన్వాట్ నియోజకవర్గం పరిధిలోని వాగ్దారీలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ గ్రామంలోని 190 మంది ఓటర్లు స్థానికంగానే ఓటు వేయనున్నారు. గ్రామానికి పోలింగ్ బూత్ రావడంతో త్వరలో ఇక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పడతాయని గ్రామస్తులు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలోని చారిత్రక సరిహద్దులను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని భూమికి కొలతలు నిర్వహించి, పూణేలోని అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు స్థానిక అధికారులు తెలిపారు. దీంతో రాబోయే కొద్ది నెలల్లో గ్రామస్తులకు భూమి యాజమాన్యపు రుజువు లభిస్తుందని భావిస్తున్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రం గ్రామస్తుల్లో కొత్త ఆశను నింపింది. ఎన్నికల్లో తమ గళం వినిపించాలని, అప్పుడే ప్రభుత్వం తమ కనీస అవసరాలను తీరుస్తుందని గ్రామస్తులు అంటున్నారు.

# లెబనాన్‌లో సమాధుల కింద
# హిజ్బుల్లా భారీ సొరంగం.. గుర్తించిన ఇజ్రాయెల్..

న్యూఢిల్లీ : లెబనాన్‌లో సమాధుల కింద ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లా నిర్మించిన భారీ సొరంగాన్ని ఇజ్రాయెల్ ఆర్మీ (ఐడీఎఫ్) గుర్తించింది. ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. కిలోమీటర్‌కు పైగా పొడవున్న ఈ సొరంగం సరిహద్దు నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో ఉంది. సొరంగ నిర్మాణం కోసం దాదాపు 4,500 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌ను ఉపయోగించి ఉంటారని ఐడీఎఫ్ అంచనా వేసింది. ఈ వీడియోను షేర్ చేసిన ఇజ్రాయెల్ ఆర్మీ.. ఇలాంటి ఎన్నో టన్నెళ్లను ధ్వంసం చేసినట్టు పేర్కొంది. ఈ సొరంగంలో కమాండ్ కంట్రోల్ రూములు, తుపాకులు, రాకెట్ లాంచర్లు, స్లీపింగ్ క్వార్టర్లు, డజన్ల కొద్దీ ఆయుధాలు, ఇతర సామగ్రి ఉన్నట్టు తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని గ్రామాల్లో హిజ్బుల్లా ఇలాంటి సొరంగాలను నిర్మించినట్టు వివరించింది. మరోవైపు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో గతేడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు 3,186 మంది ప్రాణాలు కోల్పోయారు. 14,078 మంది గాయపడ్డారు. శనివారం ఒక్క రోజే 53 మంది మరణించారు.

# అయోధ్య రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం..
# ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఓ వీడియో రిలీజ్ చేశారు. 'హింసాత్మక హిందుత్వ భావజాలానికి పుట్టినిల్లు అయిన అయోధ్య పునాదులను పెకిలిస్తాం' అంటూ హెచ్చరించారు. ఈ వీడియోలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రార్థనలు చేస్తున్న దృశ్యాలను ప్రదర్శించారు. మరోవైపు హిందూ దేవాలయాలపై ఖలిస్తాన్ దాడులకు దూరంగా ఉండాలని కెనడాలోని భారతీయులను కూడా పన్నూన్ హెచ్చరించాడు.కాగా, పన్నూన్ ఇలా బెదిరింపులకు పాల్పడటం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలోనూ అనేక సార్లు ఇలాంటి హెచ్చరికలే చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దంటూ గత నెలలో వార్నింగ్ ఇచ్చాడు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగి 40 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని పేర్కొన్నాడు.గతేడాది కూడా నవంబర్ నెలలోనే ఇలాంటి బెదిరింపులే చేశాడు. నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో సిక్కులు ప్రయాణించొద్దని సూచించాడు. లేని పక్షంలో మీ ప్రాణాలకు ముప్పు ఉంటుందని హెచ్చరించాడు. నవంబర్ 19న ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయం మూసివేస్తారని పన్నూన్ తెలిపాడు. భవిష్యత్తులో ఆ విమానాశ్రయం పేరు కూడా మారుతుందని అన్నాడు. ఇప్పుడు రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం అని బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది.

# మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను
# కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తోంది: కేటీఆర్

హైదరాబాద్ : మూసీ పరీవాహక ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లిం సహృద్భావనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందని తెలిపారు. ఒకరినొకరు గౌరవించుకునే, సంస్కరించుకునే మంచి వాతావరణం ఉండేదన్నారు. గురుకులాలు ఏర్పాటు చేసి మైనార్టీ పిల్లల దశను మార్చామన్నారు. మైనార్టీ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో 2,751 మంది విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ లు ఇచ్చామన్నారు. నాంపల్లిలోని అనాథ శరణాలయానికి రూ.200 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమి ఇచ్చామని తెలిపారు. మైనార్టీల కోసం ఆధునిక భవనాలు నిర్మించి ఇచ్చామన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లికి సాయం చేశామన్నారు. ఇమాం, మౌజంలకు నెలకు రూ.5 వేల వేతనం ఇచ్చామని గుర్తు చేశారు. పదవుల్లోనూ మైనార్టీలకు తాము ప్రాధాన్యతను ఇచ్చామని తెలిపారు. మహమూద్ అలీనీ తొలి ఉపముఖ్యమంత్రిగా చేశామని చెప్పారు. వరంగల్‌కు... తొలిసారి ముస్లింకు డిప్యూటీ మేయర్ పదవిని ఇచ్చామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మొహబ్బత్ కీ దుకాన్ అంటూ మైనార్టీలపై విరుచుకుపడుతోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ పాల్గొన్నారు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై
# బడ్జెట్ ప్రసంగంలో మంత్రి ఏమన్నారంటే..?

అమరావతి : మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగించారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్ లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామని మంత్రి చెప్పారు. పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం - 2 పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఈ పథకం కింద ఇప్పటికే 5 లక్షల మంది గృహిణులు లబ్ధి పొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.


# మోదీ ఆ ఆరోపణలు నిరూపిస్తే
# రాజకీయాల నుంచి తప్పుకుంటా.. సిద్ధరామయ్య సవాల్



కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగినట్టు ఆరోపించిన ప్రధాని నరేంద్రమోదీ.. ఆ ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. రెండ్రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మోదీ మాట్లాడుతూ కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝార?ండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసింది. మరీ ముఖ్యంగా మంత్రి తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300-700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది. మోదీ ఆరోపణలను ఖండించిన సీఎం సిద్ధరామయ్య నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. దేశానికి ప్రధాని అయి ఉండీ మోదీ ఇన్ని అబద్ధాలు ఆడతారని అనుకోలేదని, ఆయన ఆరోపణలు తనను ఆశ్చర్యానికి గురిచేశాయని పేర్కొన్నారు. మోదీ తన ఆరోపణలను నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి వైదొలగుతానని, లేదంటే ఆయన రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సవాలు విసిరారు. ప్రధాని చేసే ఆరోపణలు వాస్తవానికి కాస్తయినా దగ్గరగా ఉండాలని, కానీ మోదీ ఆరోపణలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంతగా అబద్ధాలు చెప్పే వ్యక్తిని ఇప్పటి వరకు చూడలేదని సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

# బాబు మార్క్ బడ్జెట్... రెండూ చూసుకుంటూ !


మొదటి పేజి తరువాయి




బాబు ప్రభుత్వం 2019లో మార్చిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ని సమర్పించి దిగిపోయింది. / ఇక 2024లో మళ్లీ నెగ్గిన చంద్రబాబు కూటమి మిత్రులతో కలుపుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే జూన్ 12న ప్రమాణం చేసిన కూటమి ప్రభుత్వం గడచిన అయిదు నెలలుగా బడ్జెట్ ని ప్రవేశపెట్టలేదు. అదే సమయంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నే మరోసారి ప్రవేశ పెట్టింది. అలా కొత్త ప్రభుత్వం వస్తూనే ఓటాన్ అకౌంట్ వైపుగా వెళ్లడం ఒక విశేషంగానే చెప్పుకున్నారు. దాని మీద వైసీపీ రాజకీయ విమర్శలు చేసింది. బడ్జెట్ ని కూడా పూర్తిగా ప్రవేశపెట్టలేని కూటమి సర్కార్ అని నిందించారు. ఇక అటూ ఇటూ మాటలు ఎన్ని అనుకున్నా కూటమి ప్రభుత్వాన్ని నడుపుతున్న చంద్రబాబు మాత్రం ఏ విధంగానూ తొందర పడలేదు. ఆయన అన్నీ అనుకున్నట్లుగానే చేసుకుని వెళ్లారు ఇపుడు తగిన సమయం వచ్చిందని ఆయన పూర్తి బడ్జెట్ ని ప్రవేశపెడుతున్నారు. ఈసారి ప్రవేశపెట్టే బడ్జెట్ డిసెంబర్ జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి ఉంటుంది. అంటే నాలుగు నెలలకు మాత్రమే. పూర్తి వార్షిక బడ్జెట్ అంటే మూడు లక్షల దాకా బడ్జెట్ అంచనా ఉంటుందని చెబుతున్నారు. అందులో మూడవ వంతు కాబట్టి లక్ష కోట్లతో బడ్జెట్ ఉండొచ్చు అని అంటున్నారు. అది 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉండొచ్చు అని అంటున్నారు. ఆ విధంగా చూస్తే కనుక ఈ బడ్జెట్ ని ఫుల్ మీల్స్ గానే తీసుకుని రాబోతున్నారు అని అంటున్నారు. ఇక అమరావతి పోలవరం వంటి వాటి విషయంలో పూర్తి వివరాలు చెబుతూ ఎపుడు పూర్తి చేస్తామో కూడా ఈ బడ్జెట్ ద్వారా చెప్పబోతున్నారు అని అంటున్నారు బడ్జెట్ ప్రవేశపెట్టే వేళకు పోలవరానికి ప్రపంచ బ్యాంక్ ఆసియన్ బ్యాంక్ నిధులు కూడా దక్కబోతునాయి. దాంతో అమరావతి రాజధానిని ఎన్ని వేల కోట్లతో నిర్మాణం చేపట్టబోతున్నామని చెబుతారు. అలాగే ఎన్ని దశలలో పూర్తి చేస్తామని కూడా వివరించే ప్రయత్నం ఉంటుంది అని అంటున్నారు. దానికి అయ్యే ఖర్చుని వివరిస్తూనే ఏ విధంగా నిధుల సమీకరణ ఉంటుంది, కేటాయింపులు ప్రభుత్వం తరఫున లేదా ఫైనాన్షియల్ ఏజెన్సీల నుంచి వస్తుంది అన్నది కూడా వివరిస్తారని అంటున్నారు. మొత్తానికి చూస్తే అమరావతి రాజధాని పేరుతో ఏపీలో అతి పెద్ద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నాంది పలుకుతోంది అన్నది కచ్చితంగా చెప్పనున్నారు. ఇది బడ్జెట్ లో టాప్ ప్రయారిటీగా హైలెట్ గా ఉండబోతోంది. మరో వైపు చూస్తే పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడి లాంటిది. దానికి కూడా కేంద్రం ఇటీవలనే 12 వేల కోట్ల రూపాయల దాకా బ్యాక్ లాగ్ నిధులను విడుదల చేసింది. దాంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరఫున బడ్జెట్ నుంచి ఏటా కనీసం రెండు వేల కోట్లకు తక్కువ కాకుండా కేటాయింపులు చేస్తూ ఒక నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేస్తామని కూడా చెప్పబోతున్నారు అంటున్నారు. ఇక మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలతో ఫ్యూచర్ ప్లాన్స్ తో బడ్జెట్ లో చాలా విషయాలే ఉండబోతున్నాయని తెలుస్తోంది. అలాగే సంక్షేమానికి కూడా బడ్జెట్ లో పెద్ద పీట వేయబోతున్నారు ఇప్పటికే సూపర్ సిక్స్ లో రెండు హామీలను నెరవేర్చిన ప్రభుత్వం మిగిలిన వాటి గురించి కచ్చితంగా చెబుతుందని అంటున్నారు. అలాగే వాటికి నిధులను ఏ మేరకు కేటాయిస్తుందో ఒక అంచనా కూడా ఈ బడ్జెట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇక ఏపీలో ఉన్న అప్పులను కూడా వివరించే ప్రయత్నం బడ్జెట్ ద్వారా చేస్తారని లో ఉన్న అప్పులను కూడా వివరించే ప్రయత్నం బడ్జెట్ ద్వారా చేస్తావాటికి కడుతున్న వడ్డీలు ఎంత మేరకు ఉన్నాయో ఏపీలోని పౌరులకు తెలియచేస్తారు అని అంటున్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ ద్వారా కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటినీ బ్యాలెన్స్ చేసేలాగానే చూస్తుందని అంటున్నారు.

# మూసీ వివాదంపై బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు సీఎం రేవంత్ కొత్త స్కెచ్..సెంటిమెంటును పండిస్తున్నారా..?

మొదటి పేజి తరువాయి




ప్రభుత్వం దూకుడు పెంచింది. నల్లగొండ సెంటిమెంట్ ను పండించి.. బీఆర్ఎస్ కు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందన్న టాక్ వినిపిస్తోంది. వ్యూహాత్మకంగానే సీఎం రేవంత్ తన బర్త్ డే రోజున మూసీ పునర్జీవ సంకల్ప పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ నల్లగొండ సెంటిమెంటుకు దీటుగా బీఆర్ఎస్ మూసి ఎజెండాను సిద్ధం చేస్తోంది. మూసీ పాపం కాంగ్రెస్ దే అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తుంది. నల్లగొండ సెంట్రిక్ గా మూసీ పునర్జీవనం కాంగ్రెస్ బీఆర్ఎస్ ల మధ్య పొలిటికల్ వార్ గా మారింది. మూసీ పునర్జీవనంపై కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య రాజకీయ మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. సీఎం రేవంత్ పాల్గొన్న మూసి పునర్జీవ సంకల్ప యాత్రతో రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెరిగింది. మూసీ పునర్జీవ సంకల్ప యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడు పెంచింది. మూసి ప్రక్షాళన చేసి తీరుతామని అధికార కాంగ్రెస్, అడ్డుకుంటామని బీఆర్ఎస్ ప్రకటించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల రాజకీయ యుద్ధం మొదలైంది. హైదరాబాద్ కేంద్రంగా సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్, బీజేపీ అగ్ర నేతలు విమర్శల దాడి చేస్తున్నారు. రేవంత్ సర్కార్ చేపట్టిన మూసీ పునర్జీవనంపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు ఎక్కుపెట్టడంతో మూసీ ప్రకంపనలు.. ఇపుడు ఉమ్మడి నల్గొండ జిల్లాకు తాకాయి. మూసీనది ప్రక్షాళన, పునర్జీవనంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య పేలుతున్న మాటల తూటాలతో జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది.

నల్లగొండ సెంటిమెంట్‌తో రాజకీయం..

రాష్ట్రంలో పొలిటికల్ వార్ గా మారిన మూసీ పునర్జీవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ గా తీసుకున్నారు. తన జన్మదినం రోజున మూసీ పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి మూసీ పునర్జీవ సంకల్ప పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో మూసీ రాజకీయాలు నల్గొండ సెంట్రిక్ గా మారాయి. మూసీ ప్రక్షాళనే తప్పు అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను సీఎం రేవంత్ తిప్పి కొట్టారు. జనవరి తొలివారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి నుంచి పాదయాత్ర చేస్తానని రేవంత్ ప్రకటించారు. దీంతో మూసీ వివాదంపై బీఆర్ఎస్ కు చెక్ పెట్టేందుకు.. సీఎం రేవంత్.. నల్లగొండ సెంటిమెంటును పండిస్తున్నారట. మూసీ కాలుష్య మురుగు నీటితో అష్టకష్టాలు పడుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల బాధలు తెలుసుకునేందుకు నేరుగా రంగంలోకి దిగారట. మూసి ప్రక్షాళనను వ్యతిరేకిస్తే అది నల్లగొండ ప్రజల్ని వ్యతిరేకించినట్లేనన్న సెంటిమెంటును తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోందట. మూసిని రాజకీయ అంశం చేసి సెంటిమెంట్రే రేపితే బీఆర్ఎస్ ను ఇరకాటంలో పడేయొచ్చని కాంగ్రెస్ ప్లానట. అందుకే కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లాపై మూసీ అస్త్రం ప్రయోగిస్తోందట.

మూసీ పాపం ఎవరిది..?

కాంగ్రెస్ సర్కారు ప్రయోగిస్తున్న మూసి అస్త్రాన్ని.. బీఆర్ఎస్ [illegible] తిప్పికొడుతున్నారు. తాము మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని.. దానిలోని దోపిడీకే వ్యతిరేకమని బీఆర్ఎస్.. రేవంత్ సర్కార్ పై విమర్శ దాడి కొనసాగిస్తోంది. అందుకే మూసి విషయంలో బీఆర్ఎస్ రాజకీయాన్ని కాంగ్రెస్ నల్లగొండ సెంటిమెంట్ తో ఎదుర్కొంటోందట. దీనికి దీటుగా బీఆర్ఎస్ కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్యాచరణను రూపొందిస్తోందట. సీఎం రేవంత్ పర్యటన రోజున ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు, ప్రభుత్వ దమన కాండను ప్రజలకు చెప్పాలని బీఆర్ఎస్ భావిస్తుందట. మూసి పాపం కాంగ్రెస్ దే అంటూ.. మూసి పరివాహక ప్రాంత ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు బీఆర్ఎస్ దండయాత్రకు సిద్ధమవుతోందట. ఉమ్మడి నల్గొండ నుండి మూసి పునర్జీవనంపై పోరును మరింత ఉధృతం చేయాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోందట. బీఆర్ఎస్ అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావులతో మూసి ఎజెండాగా జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని నేతల భావిస్తున్నారట.మూసీ పునర్జీవన రాజకీయంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాటల తూటాలతో రాజకీయం మరింత వేడెక్కింది. నల్లగొండ సెంట్రిక్ గా ఉన్న మూసి పాలిటిక్స్ ఎటు దారి తీస్తాయో చూడాలి..!

# ఆ పదవులు వేరే వాళ్లకు ఇవ్వండి!
# : కేటీఆర్‌కు మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్‌కు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవిని, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని, సభలో ప్రతిపక్ష పదవిని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని సవాల్ చేశారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆయన వేములవాడలో శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న సమగ్ర కుటుంబ సర్వే ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కుల సర్వే దేశవ్యాప్తంగా జరగాలని ఈ సందర్భంగా మంత్రి డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు సర్వేపై అప్రతిష్ఠపాలు చేయాలని చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి రెచ్చగొట్టే రాజకీయ పార్టీల నాయకుల వ్యాఖ్యలకు ప్రభావితం కావొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కేసీఆర్ ని కాపీ కొడుతున్న జగన్!

మొదటి పేజి తరువాయి



ఈ విషయంలో.. తమ తమ గైర్హాజరీలపై ఎవరి వెర్షన్ వారు చెబుతున్నప్పటికీ.. వాటిని ప్రజలు ఏ రీతిగా పరిణగలోకి తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. / సాధారణంగా అధికార పక్షం మరీ ఇబ్బందులు పెడుతుంటేనో.. లేక, మరో కారణంతోనో చాలా మంది ప్రతిపక్ష నేతలు ఛాలెంజ్ ల పేరు చెప్పి అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరవుతుంటారు. ఈ మేరకు చరిత్రలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి! అనంతరం ప్రజల్లోకి వెళ్లి, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను, నియంతృత్వ వైఖరిని ఇలా చేసి, తిరిగి అసెంబ్లీలో ముఖ్యమంత్రులుగా హాజరైన వారూ ఉన్నారు. 2019 ఎన్నికల అనంతరం ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఛాలెంజ్ చేసి బయటకు వెళ్లారు. ఇప్పుడు బంపర్ మెజారిటీతో సభలో సీఎంగా అడుగుపెట్టారు! అయితే... ఇప్పుడు అటు తెలంగాణలోనూ, ఇటు ఏపీలో రెండు విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయని అంటున్నారు. వాస్తవానికి తెలంగాణలో వరుసగా రెండుసార్లు సీఎంగా ఉన్న కేసీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వ కొలువుదీరిన తర్వాత అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరవుతున్నారు. తొలి శాసనసభ సమావేశాల సమయంలో తుంటికి గాయం కారణంగా ఆస్పత్రిలో చేరిన ఆయన.. సభకు హాజరుకాలేదు. తర్వాత ఆరోగ్యం కాస్త కుదుటపడ్డాక ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో... ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని అంతా భావించారు! ఆ సమావేశాల తొలిరోజు కేసీఆర్ కనిపించలేదు. అమావాస్య కదా అందుకే ఆగి ఉంటారు.. రెండో రోజు కచ్చితంగా వస్తారు అని అనుకున్నారు. అయినా కనిపించలేదు. అలా... ఇప్పటివరకూ ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టలేదు. ఈ విషయంపై... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని కేటీఆర్, హరీష్ రావులు చెబుతున్నారు. అయితే... గజ్వేల్ ఎమ్మెల్యేగా అయినా కేసీఆర్ ఎంట్రీ అసెంబ్లీలో ఉండాలి కదా అనేది ఇక్కడ కీలకాంశం! మరి ఈ గైర్హాజరీని ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది చూడాలి. ఇక ఏపీ విషయానికొస్తే.. అక్కడ మరో రకం సమస్య ఉంది. ఏపీ అసెంబ్లీలో తాము తప్ప మరో పార్టీ లేదు.. అక్కడ ఉన్నదంతా అధికార పక్షమే కాబట్టి.. తమకు ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదు.. ఇస్తే సీఎం మాట్లాడిన తర్వాత తమకు అంతే సమయం మైక్ ఇవ్వాల్సి వస్తుందని.. అదే జరిగితే ప్రజా సమస్యలపై బలంగా ప్రశ్నిస్తామని భయపడే ఆ హోదా ఇవ్వడం లేదని జగన్ అంటున్నారు. ఈ కారణం చెప్పి... ఆయన, ఆయనతో పాటు మిగిలిన 10 మంది వైసీపీ సభ్యులు ఏపీ అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరవుతున్నారు. అసెంబ్లీలో జరిగే చర్చాలపై మీడియాలో స్పందిస్తానని, తమకు ఏదో ఒక సమయం కేటాయించాలని, తమకు జర్నలిస్టులే స్పీకర్ అని చెప్పుకొస్తున్నారు. దీంతో... ప్రతిపక్ష నేత తర్వాత.. ముందు పులివెందుల ఎమ్మెల్యే అనే విషయం మరిచిపోతే ఎలా అని అధికార పార్టీ కౌంటర్స్ వేస్తోంది! ఇలా పరిస్థితులు ఏవైనా.. కారణాలు మరేవైనా.. వాటిని ప్రైపక్ష నేతల సాకులని అధికారపార్టీ అంటున్నా.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ (ప్రధాన) ప్రతిపక్ష పార్టీల నేతలు కేసీఆర్, జగన్ లు శాసనసభ సమావేవుతుశాలకు గైర్హాజరనే ఉన్నారు. ఈ విషయంలో కేసీఆర్ ను జగన్ ఫాలో అవుతున్నారనుకోవాలా.. లేక, పరిస్థితులు అలా వచ్చాయనుకోవాలో తెలియదు కానీ... దీన్ని ప్రజలు ఎలా తీసుకుంటారనేదే ఇక్కడ కీలకం అని అంటున్నారు పరిశీలకులు.

# మేం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తే...
# మోదీ రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని... కానీ వాటిని రద్దు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారు అన్నారు. స్వాతంత్ర్యం రాగానే మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ను విద్యాశాఖ మంత్రిగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఆయన విద్యా వ్యవస్థలో ఎన్నో విధానాలు తీసుకువచ్చారన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తోందన్నారు. తమ ప్రభుత్వంలో మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నాలుగు ఎమ్మెల్సీల్లో ఒకటి మైనార్టీలకు ఇచ్చామన్నారు. దేశంలో ఉన్నవి రెండే వర్గాలు అని... ఒకటి మోదీ వర్గం కాగా, రెండోది గాంధీ వర్గం అన్నారు. హిందూ, ముస్లిం భాయి భాయి అన్నదే తమ విధానమన్నారు. చార్మినార్ వద్ద గతంలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారని, అదే చార్మినార్ వద్ద రాహుల్ గాంధీ కూడా యాత్ర చేశారని తెలిపారు. ం

# అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకపోతే
# రాజీనామా చేయండి: జగన్ పై షర్మిల విసుర్లు

మొదటి పేజి తరువాయి



షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టుందని ఘాటుగా విమర్శించారు. జనం మీకు ఓట్లేసి మిమ్మల్ని గెలిపించింది ఎందుకు? అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికా? అంటూ మండిపడ్డారు. "ప్రజలు మీకు ఓట్లేసింది... అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే సభకు పోతానని మారాం చేయడానికో కాదు! మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది... ఇంట్లో కూర్చుని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు! మీ స్వయంకృతాపరాధమే మిమ్మల్ని ప్రతిపక్షానికి దూరం చేసింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం మీ అవివేకానికి, మీ అజ్ఞానానికి నిదర్శనం" అంటూ జగన్ ను దుయ్యబట్టారు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం అని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం అని షర్మిల వివరించారు. "కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు కావడంలేదు. రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగడంలేదు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. బెల్టు షాపుల దందా అరికట్టడంలేదు. ఐదు నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశాన్ని ప్రజలు వైసీపీకి ఇస్తే , ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సిగ్గుచేటు. 1994లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 26 సీట్లే వచ్చాయి. అయినప్పటికీ విపక్ష హోదా కావాలని మారాం చేయలేదు. ఆ 26 మంది సభ్యులతోనే అసెంబ్లీలో ప్రజాపక్షంగా కాంగ్రెస్ నిలిచింది. అనేక సమస్యలపై నాడు టీడీపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ చుక్కలు చూపించింది. ఇక కేంద్రంలో... 2014లో 44 సీట్లు... 2019లో 52 సీట్లే వచ్చినా కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా అడగలేదు. హోదా లేకపోయినా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రజల పక్షాన పోరాడారు. మోదీ నియంతృత్వాన్ని ప్రశ్నిస్తూ, దేశ ప్రజల గొంతుకలా కాంగ్రెస్ మారింది. ఇప్పటికైనా మీ పిచ్చితనాన్ని పక్కనబెట్టి అసెంబ్లీకి వెళ్లి, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, నిర్లక్ష్యాన్ని ఎండగట్టండి. ఒకవేళ అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం మీకు లేకపోతే వైసీపీ శాసనసభాపక్షం మొత్తం రాజీనామా చేయండి. అప్పుడు ఇంట్లోనే కాదు... ఎక్కడైనా కూర్చుని తీరిగ్గా మాట్లాడుకోండి" అంటూ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్ననాలుగు టిప్పర్లు ఒక జెసిబినీ పట్టుకునిసీజ్ చేసిన ఎమ్మార్వో




ఎటపాక /నవంబర్ 11(జనం రిపోర్టర్): చింతూరు సబ్ కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పిచ్చుకుల పాడు నుంచి భద్రాచలానికి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమాచారం తో రెవిన్యూ సిబ్బంది నాలుగు టిప్పర్ లను అలాగే ఒక %జీజదీ% ని అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయం లో పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో స్థానిక తహసీల్దార్ కారం సుబ్బారావు, వి.ఆర్వో పండా రామ కృష్ణ,మరియు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## మీరు భయపడకండి, ధైర్యంగా ఉండండి.. వెంటనే మమ్మల్ని సంప్రదించండి...

### మీ రక్షణ కోసమే మేమున్నాం... పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....




రామగుండం /నవంబర్ 11(జనం రిపోర్టర్): రామగుండం కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ విభాగానికి జారిచేయబడిన టీజింగ్, ర్యాగింగ్, వర్క్ ప్లేస్ హరస్మెంట్, సోషల్ మీడియా హరస్మెంట్, తల్లితండ్రులు పిల్లలపై దృష్టి అవగాహన సంబందించిన గోడ పత్రికలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అధికారులు, షీ టీమ్ సిబ్బంది తో కలిసి పోస్టర్స్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ఎవరైనా మిమ్మల్ని ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ స్నాప్ చాట్ టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు, లైంగిక వేధింపులకు గురిచేసిన, మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసిన, మీరు పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీటీమ్స్ వారిని సంప్రదించాలని మీరు పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా, సురక్షితంగా పనిచేయడం ఒక మహిళ ఉద్యోగిగా మీ హక్కు అని, పిల్లల విద్యార్థినిల యువతుల, మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం అని మీరు ఎవరివలనైనా ఇబ్బందికి గురైతే భయపడకండి.. ధైర్యంగా ఉండండి.. వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ అధికారులను, రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్స్ వాట్సాప్ 6303923700, ఫేస్బుక్ : షీటీమ్స్ రామగుండం , ట్విట్టర్ :షీటీమ్స్ అర్ జి ఎం, ఇంస్టాగ్రామ్, ల ద్వారా సంప్రదించండి... మీ రక్షణ కోసమే - మేమున్నాం అని తెలిపారు. తల్లిదండ్రులు రోజు కాసేపు మీ పిల్లలతో మాట్లాడండి, సరదాగా సమయం కేటాయించాలి, సమాజంలోని మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికీ చెప్పండి, పిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల గురించి పూర్తి అవగాహన కలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ సిటీ ఇన్చార్జి ఎస్ఐ హైమ, పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అబివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను,కాంట్రాక్టర్ లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ .....



రామగుండం /నవంబర్ 11(జనం రిపోర్టర్): అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఇంజనీరింగ్



అధికారులను ,కాంట్రాక్టర్ లను ఆదేశించారు. సోమవారం ఉదయం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మార్కండేయ కాలనీలో పెద్ద కాలువ నిర్మాణ పనులు , దుర్గా నగర్ లో పూర్తయిన సి సి రోడ్డు పనులు , ప్యాచ్ వర్కులు , గౌతమి నగర్ నుండి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ వరకు జరుగుతున్న మీడియన్ నిర్మాణ పనులు , ఖాజీపల్లి లో భూ గర్భ మురుగునీటి కాలువ నిర్మాణ పనులు, సప్తగిరి కాలనీలో పూర్తయిన సి సి రోడ్డు ను పరిశీలించారు . రాజీవ్ రహదారి వెంబడి వైద్య కళాశాల సమీపంలో ఎన్ పి డి సి ఎల్ సంస్థ వేసిన విద్యుత్ స్థంబం కారణంగా ఏర్పడిన నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ ని పరిశీలించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , డి ఇ జమీల్ అహ్మద్ , ఎ ఇ షోయమ్ మీర్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్ములు రాజేష్ గారి సహకారంతో యాచకులకు భోజనం పంపిణీ




పొదిలి /నవంబర్ 11(జనం రిపోర్టర్): దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతినెల అమ్ములు రాజేష్ గారు నిరుపేదలకు భోజనం పంపిణీ చేస్తూ వస్తున్నారు. ప్రతినెల లాగానే ఈ నెలలో కూడా ఐదుగురు యాచకులకు ఫౌండేషన్ తరపున భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనం పంపిణీ పొదిలి పెద్ద బస్టాండ్ నుండి పొదిలి చిన్న బస్టాండ్ కాలం రోడ్డు వరకు తిరుగుతున్న యాచకులకు పంపిణీ చేయడం జరిగింది భోజనం అందుకున్న యాచకుల తరఫున అమ్ములు రాజేష్ గారు సుఖ సంతోషాలతో ఉండాలని ఫౌండర్ నరసింహారావు ఈ సందర్భంగా తెలియజేయడమైనది కార్యక్రమంలో ఆంజనేయులు మరియు నరసింహ మరియు రాధా పాల్గొన్నారు

## ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం



కాకినాడ జిల్లా, జగ్గంపేట /నవంబర్ 11(జనం రిపోర్టర్): స్థానిక కాకినాడ రోడ్డు లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం జగ్గంపేట గ్రామానికి చెందిన కేంగం రమణ, కేంగం రామకృష్ణ సోదరులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ లో ఐదు రూపాయలకే భోజనం అందిస్తుంటే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు రద్దు చేస్తే రెండు సంవత్సరాలుగా జ్యోతుల నెహ్రూ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. మళ్లీ టిడిపి ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేసి ఐదు రూపాయలకే పేదలకు భోజనం టిఫిన్ అందిస్తున్నారని జగ్గంపేటలో కూడా త్వరలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటివరకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తామని ఈవారం కేంగం రమణ, కేంగం రామకృష్ణ సోదరులు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత భోజనం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, కేంగం రామకృష్ణ, వేములకొండ జోగారావు, మారిశెట్టి గంగ, బద్ది సురేష్, కోడూరి రమేష్, ప్రేమ స్వరూప్ బుజ్జి, పంపనబోయిన అప్పాజీ, దార్ల నానాజీ, పుర్రె వీరబాబు, గొర్రెల వీరబాబు, వానశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు అనుసరణీయం....

### ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో నడవాలి....

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం /నవంబర్ 11(జనం రిపోర్టర్): నేటి మానవాళికి జీవన విధానానికి బౌద్ధ దమ్మం దిక్సూచి అని, బుద్ధుని బోధనలు విలువలతో, సమానత్వంతో, మానవత్వతో కూడిన బోధనలని, ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో నడవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. 68వ. దమ్మ చక్ర పరివర్తన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతకానీ మహర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 100 ఫీట్ రోడ్లో గల డాక్టర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించిన, ప్రధమ వర్ష వాష్ ముగింపు కార్యక్రమంలో బౌద్ధ మహా సభ కమిటీ సభ్యులు, అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు, భీమ్ సేన కమిటీ సభ్యులు, సమతా సైనిక దళ్ సభ్యులతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువు సిద్ధిరక్కిత ఉపాసకులతో బుద్ధవందనం చేపించి, పంచశీల జెండా ఆవిష్కరింపచేసి బుద్ధుని ప్రవచనాలు వినిపించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ.. దేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుని మార్గం అనుసరణీయమని, బౌద్ధం నేడు ప్రపంచంలో నాలుగో పెద్ద మతంగా ఉందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారని తెలిపారు. బుద్ధుని బోధనలో పంచశీల ముఖ్యమైందని, ప్రాణ హాని చేయరాదని, దొంగతనం ఉండరాదని, అబద్ధ మాడరాదని, వ్యభిచారంను నివారించాలని, మత్తు పానీయాలను నిరోధించాలని 2,600 ఏళ్ల క్రితమే బుద్ధుడు చెప్పాడని వివరించారు. దుఖా:నికి కారణం కోరికలని, వాటిని అధిగమించడానికి అష్టాంగ మార్గాన్ని ఆచరించాలని గౌతమ బుద్ధుడు ప్రబోధించాడని అన్నారు. నేడు ప్రపంచంలో దాదాపు 30 దేశాలలో బౌద్ధం అమలులో వుందన్నారు. పుట్టుకతో సంబంధం లేకుండా ప్రతి మనిషి బుద్ధుడులా జీవించవచ్చని అన్నారు. భారతదేశానికి బుద్ధిజమే శరణ్యమని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 5 లక్షల మందితో నాగపూర్ లో బౌద్ధ దమ్మాన్ని స్వీకరించాలని గుర్తుచేశారు.. డాక్టర్ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేసే అంబేద్కరిస్టులు, బుద్ధిస్టులు, ప్రస్తుతం జరుగుతున్న జనగణన సర్వేలో మతం కాలంలో బౌద్ధం గా నమోదు చేసుకుని బౌద్ధుల ఐక్యత చాటు చెప్పాలని కోరారు.తెలంగాణలోని బుద్ధిష్టులు ఉన్న మహర్లు కొన్నిచోట్ల మహర్లుగా, మాలలుగా, ఇంకర్లుగా, నేతకానీలు, మాలశాలిలుగా పిలవబడుతూ ప్రభుత్వ రికార్డుల్లో తక్కువ జనాభాగా చూప బడుతున్నారని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జన కుల గణన సర్వేలో కులం కాలంలో నేతకానీ, మహర్ గా నమోదు చేస్తూ మతం కాలంలో బౌద్ధం అని నమోదు చేయించుకోవాలన్నారు. 20 లక్షల పైన ఉన్న నేతకాని మహర్ సమాజం తమ జనాభా తమాషా ప్రకారం రాజ్యాంగం ద్వారా రావాల్సిన రిజర్వేషన్ ప్రతిఫలాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దుర్గం స్వామి, సిద్ధార్థ రామ్మూర్తి , బౌద్ధ మహా సభ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మహుల్కర్, ఉపాధ్యక్షులు జాడి రాము,ప్రభాకర్ గడపల్లె, రత్నం బాబురావు, జాడి రాము, అడ్వకేట్ అకుధారి రాంబాబు తోటపల్లి భూమన్న,దుర్గం లక్షన్ యుగంధర్ సాయి, దుర్గం శంతయ్య, అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు అశోక్ మోవల్కట్,పుల్లయ్య కాంబ్లె,,విజయ్ ఉప్రే, భీమ్ సేన సభ్యులు నేతకాని మహర్ సంఘం సభ్యులు దుర్గం ఎల్లయ్య, జాడి రాజేశం,సోదరి తిరుపతి, , సమతా సైనిక్ సభ్యులు జాడి దిలీప్ కుమార్ ,దుర్గం విశ్వనాథ్,దుర్గం లింగయ్య, వెంకటస్వామి, బౌద్ధప్రచార బజన మండలి తదితరులు పాల్గొన్నారు.

## మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కు ఘనస్వాగతం పలికిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా,జగ్గంపేట /నవంబర్ 11(జనం రిపోర్టర్): మెగా ప్రిన్స్ కొణిదెల వరుణ్ తేజ్ కు సోమవారం జగ్గంపేటలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘన స్వాగతం పలికారు. మట్కా సినిమా ప్రమోషన్ లో భాగంగా వైజాగ్ నుంచి రాజమండ్రి వెళ్లే దారిలో జగ్గంపేట జాతీయ రహదారిపై జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఘనస్వాగతం పలికి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. భారీ సంఖ్యలో అభిమానులు జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొని సందడి చేశారు. అదేవిధంగా వీరాంజనేయ ఫిలిమ్స్ అధినేత కొత్త చిన వీరభద్రరావు థియేటర్స్ సిబ్బంది కూడా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సూరంపాలెం బాలు, జగ్గంపేట ఐటి కోఆర్డినేటర్ అరినే రాజేష్, పాలెం బాబీ, సూరపురెడ్డి నరేష్, రామిశెట్టి రాజు, ఎంపీటీసీ దొడ్డ శీను, మొగిలి గంగాధర్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, మేడిపోయిన గంగాధర్, పాఠంశెట్టి రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి ప్రజ్ఞ చైర్మన్ నాగబాబు




కాకినాడ జిల్లా, జగ్గంపేట /నవంబర్ 11(జనం రిపోర్టర్): జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ పాఠశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రోల్లర్ స్టేట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి లో జరిగిన రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 36 వ జిల్లా రోల్లర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ లో శీరపు జశ్వంత్ రాష్ట్ర స్థాయి బంగారు పతకాన్ని , శీరపు హరిప్రియ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భముగా శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఛైర్మన్ బండారు నాగబాబు అభినందిస్తూ, విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలని,ఆటల వల్ల శారీరిక ,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.అనంతరం జశ్వంత్ ,హరిప్రియలకు శాలువా కప్పి అభినందించారు.ఇతర రాష్ట్రాలలో జరిగే స్కేటింగ్ చాంపియన్ షిప్ లకు పాఠశాల తరుపున పంపించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మట్టే శ్రీనివాసరావు,తుమ్మల శ్వేత,కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి,స్కూల్ హెడ్మిస్ట్రెస్ సోఫియా, ఇన్చార్జి కె.శ్రీనివాస్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ కోసం విద్యార్థుల అవస్తలు




/నవంబర్ 11(జనం రిపోర్టర్): దుర్గి మండలంలోని పోస్ట్ ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈకేంద్రం రోజుకు రెండు గంటలు మాత్రమే పనిచేస్తుంది ఆధార్ అప్డేట్ నవంబరు 14వ తేదీ వరకు మాత్రమేనని వార్తలు వస్తున్న తరుణంలో విద్యార్థులు ప్రజలు ఎక్కువగా ఆధార్ అప్డేట్ కొరకు వస్తున్నారు.ఆధార్ కేంద్రంలో రోజుకు ఇరవైమంది విద్యార్థులకు మాత్రమే అప్డేట్ చేస్తున్నారు.మిగతావారిని మరుసటి రోజుఉదయం రండని చెబుతున్నారు. సోమవారం ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వచ్చారు ఒక్కొక్క విద్యార్థి కనీసం రెండు మూడు రోజులు స్కూలు మానుకొని ఆధార్ అప్డేట్ కొరకు రావలసిన పరిస్థితి అప్డేట్ చేసినందుకు రుసుము 150రూపాయలు వసూలు చేస్తున్నరన్న సంగతి తెలియక కొందరు వెనుతిరిగి పోతున్నారు. ఈ విధానం వలన స్కూలు విద్యార్థులు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కాబట్టి అధికారులు ఆధార్ కేంద్రాలను రోజంతా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ సూపర్డెంట్ గారిని కలిసిన షేక్ కాలేషా



పొదిలి /నవంబర్ 11(జనం రిపోర్టర్): ఒంగోలు రిమ్స్ వైద్యశాల సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి. జమున గారిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి ప్రకాశం జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను వివరిస్తూన్న నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా గారు..

వివరాలలోకి వెళితే..

నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన ఒంగోలు రిమ్స్ వైద్యశాల సూపర్డెంట్ శ్రీ. జమున గారిని కలిసి బోకే అందించి అభినందనలు తెలిపి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంచంలో మరియు వీల్ చైర్ లలో ఉన్న దివ్యాంగులకు 15000 పెన్షన్ మంజూరు చేయాలంటే సదరం సర్టిఫికెట్ తోపాటు రిమ్స్ వైద్యశాలలో మెడికల్ బోర్డు సర్టిఫికెట్ తీసుకోవాలని ఆదేశించి ఉన్నారు. అయితే మెడికల్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చే కమిటీలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ లేకపోవటంతో గుంటూరు జి. జి. హెచ్. వైద్యశాలకు రిఫర్ చేస్తున్నారు. అయితే అక్కడ రిఫర్ చేసిన వెంటనే వైద్యులు అందుబాటులో లేరని వారు ఎప్పుడు వస్తారో తెలియదని గుంటూరు జి.జి.హెచ్. వైద్యశాల వైద్యులు చెబుతున్నారు. దీనివలన అర్హులైన దివ్యాంగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సూపర్డెంట్ జమున గారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి గుంటూరు జి. జి. హెచ్. సూపర్డెంట్ గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బణవత్. వెంకటేశ్వరరావు, అమీర్ హంజా, రాజు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## వికారాబాద్ మున్సిపాలిటీలోని బిటిఎస్ కాలనీలో కుల గణన సర్వే ను పరిశీలించిన తెలంగాణ చీఫ్ డాక్టర్ మహేందర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 11(జనం రిపోర్టర్): వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని బి టి ఎస్ కాలనీలో కుల గణన సర్వేను సోమవారం తెలంగాణ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరిశీలించారు. ఆయనం మాట్లాడుతూ కుల గణన సమానమజ స్టాప్ అన్నకు సామాజిక న్యాయానికి ఎంతో అవసరమని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్. ఎన్యూమేటర్ ను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్న మహేందర్ రెడ్డి ఇంటి యజమానికి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ఆరా తీయడం జరిగింది. 200 యూనిట్ల ఉచిత కరెంట్,వంటగ్యాస్, ఉచిత బస్సు సదుపాయాలు తదితర ప్రభుత్వం అమలు పరుస్తున్న గ్యారెంటీ ల గురించి ఆరా తీసిన మహేందర్ రెడ్డి. సర్వే లో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రజల నుంచి సమాచారం ఓపికగా తీసుకోవాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించిన పిఎమ్ఆర్ .. కులగణన సమసమాజ స్థాపనకు, సామాజిక న్యాయానికి ఎంతో దోహద పడుతుంది అని ప్రజలకు తెలిపారు.

## 12న తెలంగాణ స్థానిక పత్రికల డిమాండ్లపై రాష్ట్రస్థాయి సదస్సు

### అక్రిడిటేషన్లు, ప్రకటనల కేటాయింపులో స్థానిక పత్రికలకు తీరని అన్యాయం

### డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 11(జనం రిపోర్టర్): కొట్లాడిసాధించుకున్న తెలంగాణలో స్థానిక పత్రికల పట్ల వివక్ష కొనసాగుతోందని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. అక్రిడిటేషన్లు, రేట్ కార్డ్ విషయంలో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఆరోపించారు. బుధవారం కరీంనగర్ డబ్ల్యూజేఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని స్థానిక పత్రికల యాజమాన్యాలు భావించాయని, అయితే గడచిన పదేళ్ల కాలంలో స్థానిక పత్రికల పరిస్థితులు మరింత దిగజారి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రాపకంతో, పైరవీలతో కొందరు మాత్రమే పెద్ద పత్రికల ముసుగులో లబ్ధి పొందారని, విలువలతో నిత్యం పత్రికలు వెలువరిస్తున్న వారికి మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు. 12 న స్థానిక పత్రికల హక్కుల సాధనకై సదస్సు ఈనెల 12వ తేదీన హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాలులో 'తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలు- అక్రి డిటేషన్లు- రేటు కార్డు' విషయంలో జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో స్థానిక పత్రికల యాజమాన్యాల నుండి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని క్రోడీకరించి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్లు చెప్పారు. స్థానిక పత్రికల యాజమాన్యాలకు గుర్తింపు, గౌరవం దక్కేంతవరకు డబ్ల్యూజేఐ పోరాడుతుందన్నారు. స్థానిక పత్రికలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనునిత్యం ప్రభుత్వంతో ప్రాతినిధ్యం జరుపుతామని స్పష్టం చేశారు. 12వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాల సదస్సుకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పత్రికలు నిర్వహిస్తున్న ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కరాటేలో3 గోల్డ్ మెడల్ సాధించిన సెయింట్ థామస్ విద్యార్థులు







పొన్నూరు /నవంబర్ 11(జనం రిపోర్టర్): పొన్నూరులోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన విద్యార్థులు ఇటీవలి మంగళగిరిలో జరిగిన 9వ జాతీయ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 పాల్గొని సాధించారు. నిర్వాహకులు జపాన్ షిటో రియు కరాటే స్కూల్ షుకోకై ఇజుషి పాల్గొన్నారు.విద్యార్థులు అసాధారణమైన నైపుణ్యందృఢనిశ్చయాన్నిప్రదర్శించారు. షేక్ రైయన్, గుమ్మడి జాహ్నవి, కొలకని తన్విష్ లు టీమ్ కటాలో విభాగంలో 3 గోల్డ్ మెడల్స్ సాధించారు. సింగిల్ కటాలో షేక్ రైయన్ 1 గోల్డ్ మెడల్, గుమ్మడి జాహ్నవి, కొలకని తన్విష్ సింగిల్ కటా విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. కోచ్ ఉమా మహేశ్వరరావు బ్లాక్ బెల్ట్3వ డాన్, తన విద్యార్థుల విజయాలపై ఎనలేని గర్వాన్ని వ్యక్తం చేశారు. "ఈయువ అథ్లెట్లు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక దృఢత్వాన్నికూడా ప్రదర్శించారు. ఈ ఘనత వారి కృషి మరియు పట్టుదలకు నిదర్శనం."అన్నారు. పొన్నూరులోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ రోజ్ థామస్ మాట్లాడుతూ, "పోటీలో పాల్గొన్న మా విద్యార్థులందరి గురించి మాకు చాలా గర్వంగా ఉంది. "కరాటే ఛాంపియన్షిప్ లో వారి విజయంనైపుణ్యం పట్ల వారి నిబద్ధతకు ప్రతిబింబం వారి నిరంతర వృద్ధిని చూడటానికిమేము ఎదురుచూస్తున్నామన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులు అభినందించారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం - 12 - నవంబర్ - 2024

## అంచనాలు సరే అమలకు నోచుకునేదెలా?.



పొన్నూరు /నవంబర్ 11(జనం రిపోర్టర్): రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెలు గారడీనే తప్ప ఆచరణకు సాధ్యపడదని పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ అన్నారు. సోమవారంరాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై జక్కా రవీంద్రనాథ్ స్పందించారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్రాన్ని ఒప్పించి నిధులు రాబట్టడంలో టిడిపి ,వైసిపి పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని, రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టిన ఘనత బాబు, జగన్ లకే దక్కుతుందని, ఇక మోదీ లాంటి నియంత దేశ ప్రధానిగా ఉండటం మన రాష్ట్రం చేసుకున్న దౌర్భాగ్య మన్నారు. ఆదాయమే లేని రాష్ట్రానికి రెండున్నర లక్షల కోట్ల అంచనాతో బడ్జెట్ ప్రవేశపెట్టడం రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టటమే అని, గత పదేళ్లుగా ఇదే జరుగుతుందని, నేటి బడ్జెట్ కూడా అంకెల గారడీ నే తప్ప ఆచరణకు సాధ్యమవ్వదని తెలిపారు.

## ఎస్జిఫ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన అక్షర విద్యార్థి



రామడుగు /నవంబర్ 11(జనం రిపోర్టర్): జాతీయ స్థాయి ఎస్జిఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) కరాటే అండర్ 14 మహిళల 22 కేజీల విభాగములో జాతీయ స్థాయి కి అక్షర హై స్కూల్ విద్యార్థిని కమటం అద్వైత ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యార్థిని ని పులగుచ్చము తో అభినందించారు.ఆటలతో పాటు చదువులో ముందుండాలని అన్నారు.అలాగే జాతీయస్థాయికి ఎంపికైన అద్వైత కు ఎమ్మెల్యే రెండువేయిల రూపాయలను ప్రోత్సాహకంగా అందించారు.కార్యక్రమం లో కరస్పాండెంట్ మినుకుల మునీందర్,డైరెక్టర్ మినుకుల రాధ,కరాటే మాస్టర్ రాజు,తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శిగా పిసికేశవరావు

### నూతనకమిటీకి అభినందనలు తెలిపిన జిల్లా కమిటీ

### కనిగిరి అభివృద్ధికి 10 తీర్మానాలు చేసిన కమిటీ సభ్యులు



(కనిగిరి నవంబర్ 11 జనంరిపోర్టర్ ): సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శిగా పిసి కేశవరావు ఎంపికయ్యారు. సిపిఎం ఆరవ పట్టణ మహాసభల్లో భాగంగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పోరాటం చేసెందుకు 10 తీర్మానాలు చేశారు. కమిటీ సభ్యులుగా వై. కొండలరావు, షేక్.బషీర, కె శాంత కుమారి, ఆరు ఏడుకొండలు, యు. పిచ్చయ్య, పి. నరేంద్ర, జీ.శ్రీనివాసులు, వెంకటమ్మ, ప్రసంగి లు ఎంపికయ్యారు. నూతన కమిటీని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు అభినందించారు. సిపిఎం కనిగిరి పట్టణ కమిటీ కార్యదర్శిగా ఎంపికైన పిసి కేశవరావు మాట్లాడుతూ రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించకపోతే

## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం: ఏఐవైఎఫ్




ఆత్మకూర్ వనపర్తి జిల్లా /నవంబర్ 11(జనం రిపోర్టర్): ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వనపర్తి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి ఎం డి కుతుబ్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సమస్యలపై ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి పలు వార్డుల్లో తిరిగి సమస్యలపై కాలనీవాసులతో చర్చించారు. మునిసిపాలిటీలో సిసి రోడ్లు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. డ్రైనేజీల అవసరం ఉన్న మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో డ్రైనేజీల సమస్యలు మరుగున పడేశారని ఆరోపించారు. ఇప్పటికైనా వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మించాలని అలాగే సమస్యలని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు అందించిన అధికారులు స్పందించిన పాపాన పోలేదని ఆరోపించారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శేఖర్ యూనస్ శీను సమీర్ రాము పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం లో

## జరిగిన గ్రీవెన్స్కు ఐదు ఫిర్యాదులు నమోదు



రేపల్లె /నవంబర్ 11(జనం రిపోర్టర్): ప్రజా సమస్యలను పరితగా తిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా వేదిక గ్రీవెన్స్ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డిఓ రామలక్ష్మి తెలియజేశారు ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినదిఅని ఆర్డిఓ తెలిపారు సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు తెలియజేస్తూ1. కొల్లూరు మండలం ఈపురులంక గ్రామ కాపరిస్తులైన కలపాల పెద్దయ్య అనువారు తమకు లంక గ్రామమునందు భూములు కలవని సదురు భూములు అన్యా క్రాంతములు గాబడినవని కావున తమ భూములు తమకు ఇప్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామకాపరస్తులైన బడుగు రాంబాబు అనువారు అడవులదీవి గ్రామ సర్వే నెంబరు 377-4లో వారికి 91 సెంట్లు భూమి కలదని సత్ర భూమి నందు 71 సీట్లు మాత్రమే ఆన్లైన్ కాబడినదని తక్కిన 20 సీట్లు ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామం నుండి రబ్బా సాంబశివరావు అనువారు వారికి లంక ల్యాండ్ పట్టా మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామం నుండి పుట్టగుంట బుచ్చి రామయ్య అనువారు నల్లూరు నార్త్ గ్రామంలో గల కొల్లి శేష కృష్ణ అని వారు గత 20 సంవత్సరముల నుండి నీటి తీరువ బకాయిలు చెల్లించుటలేదని మరియు అనుమతి లేకుండా పంట భూములను రొయ్యల చెరువులుగా మార్చుతున్నాడని, అనుమతి లేకుండా బోర్లు వేసి ఉన్నారని, అనుమతి లేకుండా 20 ఎకరముల భూమిలో సుమారు 3000 ట్రాక్టర్ల మట్టిని త్రవ్వి అక్రమంగా అమ్ముకొనుచున్నాడనియు వీటన్నిటి గూర్చి విచారణ జరపవలసిన దిగా కోరుతూ ఒక అర్జీ 5. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామం నుంచి ఓలేటి వీరరాఘవయ్య అనువారు తను రిటైర్డ్ ఉద్యోగినని తనకు 2022 సంవత్సరం నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ దాఖలయ్యాయని ఆర్డిఓ తెలిపారు. మొత్తం ఐదు అర్జీలు వచ్చినవని తెలియజేస్తూ వీటిని శాఖల అధికారులకు పంపి సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ సమావేశానికి డివిజనల్ అధికారులు పాల్గొన్నారు

## "మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్" లో

## విజేతగా నిలిచిన బాపట్ల జిల్లా పోలీస్ జట్టు



బాపట్ల /నవంబర్ 11(జనం రిపోర్టర్): బాపట్ల క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన "మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్" లో జిల్లా పోలీస్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. నవంబర్ 11న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, గెలుపొందిన కప్పును, నగదు బహుమతిని వారికి అందజేసినారు. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బాపట్ల స్ట్రైకర్స్ జట్టు పై బాపట్ల పోలీస్ జట్టు విజయం సాధించింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన పోలీస్ జట్టుకు కప్పుతో పాటు ఇరవైవేల నగదు బహుమతిని, క్రీడాకారులకు మెడల్స్ ను నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఒక జట్టుగా ఏర్పడి పాల్గొని విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 24 గంటలూ విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి క్రీడలలో పాల్గొనడం వలన ఒత్తిడిని అధిగమించి మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, సీసీ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు పరిశోధనలకు పెద్దపీట...




పొన్నూరు నవంబర్ 11. జనం రిపోర్టర్: యువతకు అత్యున్నత ఉద్యోగాలు కల్పించడం, వారిని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం పరిశోధనలకు పెద్దపీట వేయడంలాంటి సమున్నత లక్ష్యాలతో తాముముందుకెళుతున్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ 2025 - 26 సంవత్సరానికి సంబంధించి బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ, బీఏ ఎల్ఎల్‌బీ (హానర్స్), బీబీఏ ఎల్ఎల్‌బీ (హానర్స్), బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, ఫార్మ్ - డీ అడ్మిషన్ల వీశాట్ - 2025-%26 నోటిఫికేషన్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ తాము బీటెక్‌లో అగ్రికల్చర్, బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్, బయోమెడికల్, కెమికల్, సివిల్, సీఎస్ఈతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్, డేటాసైన్స్, ఐవోటీ, ఈసీఈ, ఈసీఈ - వీఎల్ఎస్ఐ, ఈఈఈ, ఫుడ్ టెక్నాలజీ, ఐటీ, మెకానికల్, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, బీఫార్మసీ, ఫార్మా - డీ, ఎం.ఫార్మసీ, బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, డిప్లొమా ( సీఎస్ఈ. ఈసీఈ) కోర్సులను అందజేస్తున్నామని చెప్పారు. వీటితో పాటు బీఎస్సీ ( మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్స్), బీఎస్సీ ( ఆక్చూరియల్ సైన్స్),




బీబీఏ, బీసీఏ, బీఏ (ఎల్ఎల్‌బీ), బీబీఏ (ఎల్ఎల్‌బీ), ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఏ ఇంగ్లీష్, పీహెచ్‌డీ కోర్సులను కూడా అందజేస్తున్నామని చెప్పారు. బీటెక్, బీఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సులలో ప్రవేశాలకు తాము దేశవ్యాప్తంగా చేపట్టనున్న వీశాట్ ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్‌లు పొందే అవకాశం కలదన్నారు.

హైదరాబాద్ - ఆఫ్ క్యాంపస్‌లో విభిన్న కోర్సులు

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకు అనుబంధంగా ప్రారంభించిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లో విద్యార్థులకు విభిన్న కోర్సులు అందుబాటులో ఉన్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. గుంటూరు బ్రాంచ్ వర్సిటీలో ఉండే బీటెక్ కోర్సులతో పాటు బీకామ్, బీఎస్సీ ( సైకాలజీ), ఎమ్మెస్సీ ( సైకాలజీ), ఎమ్మెస్సీ ( ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ), ఎంటెక్, పీహెచ్‌డీ ( సీఎస్ఈ, ఈసీఈ, మేనేజ్‌మెంట్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోటెక్నాలజీ, ఫార్మసీ) కోర్సులు అందజేస్తున్నామని పేర్కొన్నారు.

మార్చి 1 నుంచి నుంచి ఏప్రిల్ 15 వరకు ప్రవేశ పరీక్ష

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్ దరఖాస్తులు గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్టణం, ఏలూరు, రాజమండ్రిలలోని అన్ని విజ్ఞాన్ సంస్థలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ (%ఀఀఀ.జఉఌఅఖఅ.ఋఎ.ఊఅ%) ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. వీశాట్%-%2025 దరఖాస్తును ఫిబ్రవరి 25 తారీఖులోగా పూర్తిచేయాలన్నారు. వీశాట్‌లో తొలి 50లోపు ర్యాంకులు సాధించిన వారికి 50శాతం, 51%-%200లోపు ర్యాంకుల వారికి 25 శాతం, 201%-%2000లోపు ర్యాంకులు సాధించినవారికి 10 శాతం ఫీజు స్కాలర్‌షిప్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మార్కులు, జేఈఈ, మెయిన్స్, ఎంసెట్ ర్యాంకుల ఆధారంగానూ ఫీజు స్కాలర్‌షిప్‌కు అవకాశం కలదు. ప్రతిభావంతులైన బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ,బీఏ ఎల్ఎల్‌బీ, బీబీఏ ఎల్ఎల్‌బీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు చదివే విద్యార్థులు సైతం ఫీజుల్లో స్కాలర్‌షిప్ పొందొచ్చని చెప్పారు. అన్ని విభాగాల్లో 25 శాతం సీట్లను స్కాలర్‌షిప్ కింద కేటాయించామన్నారు. వీటిని పూర్తిగా ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తామని తెలిపారు. వీశాట్ పరీక్ష రాసిన వారికి బీటెక్ సీట్ల కేటాయింపులో తొలి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

విజ్ఞాన్స్ వర్సిటీకు పలు ప్రతిష్టాత్మక గుర్తింపులు

విజ్ఞాన్స్ వర్సిటీకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రతిష్టాత్మక గుర్తింపులు ఉన్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ ( అమెరికా) అక్రిడిటేషన్ పొందిన మొట్ట మొదటి ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీదేనని పేర్కొన్నారు. అబెట్ అక్రిడిటేషన్ ఒకేసారి 5 బ్రాంచ్‌లకు ( సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, బయోటెక్) సాధించామని వెల్లడించారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ( ఎంహెచ్‌ఆర్‌డీ) విడుదల చేసిన 2024వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 72వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 91వ ర్యాంకు సాధించినట్లు తెలియజేసారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ప్రతిష్టాత్మక నాక్ ఏం( నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) గ్రేడ్ కూడా ఉందని తెలియజేసారు. అంతేకాకుండా విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ప్రతిష్టాత్మక ఎన్‌బీఏ( నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్) టైర్1 అక్రిడిటేషన్ కూడా ఉందన్నారు. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసే ఎన్‌బీఏ నుంచి 5 అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు విజ్ఞాన్స్ యూనివర్సిటీకు టైర్1 అక్రిడిటేషన్ లభించిందన్నారు. అక్రిడిటేషన్ లభించిన కోర్సులలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్‌బీఏ నుంచి ఒకేసారి 5 కోర్సులకు అక్రిడిటేషన్ సాధించిన ఏకైక సంస్థ విజ్ఞాన్స్ యూనివర్సిటీయేనని తెలియజేసారు.

### "పరిశ్రమలకు అనుగుణమైన సిలబస్

తమ యూనివర్సిటీ ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను మారుస్తూ.. పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా సిలబస్‌ను కూర్చుతోందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. పాఠ్యాంశాలనన్నింటినీ ప్రయోగశాలలకు మరియు ప్రాజెక్టులకు అనుసంధానించడం, పరిశ్రమలకు తీసుకెళ్లి అవగాహన కల్పిస్తుండటం వల్ల విద్యార్థులకు బోధనను ఎంతో ఆసక్తిగా మార్చగలిగామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఆధునిక సాంకేతికాంశాలైన క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆవ్ థింగ్స్, స్క్రిప్టింగ్ లాంగ్వేజ్, ఆర్టిఫిషియల్ నాలెడ్జి, రాపిడ్ ప్రొటోటైపింగ్, నానో టెక్నాలజీ, ఇమ్యునాలజీ, ఇమ్యునో ఇన్ఫర్మాటిక్స్ కోర్సులను బీటెక్‌తోపాటే విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు అత్యున్నత ఉద్యోగాలను అందిపుచ్చుకోగలరని తెలిపారు.

ఉద్యోగాలు సాధించేందుకు సీఆర్టీ

బీటెక్ కోర్సుతోపాటు 200 గంటలపాటు ప్రత్యేకంగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ (సీఆర్టీ) తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనివల్ల ఆప్టిట్యూడ్, రీజనింగ్, ఎనలైటికల్ స్కిల్స్ పెరుగుతాయని తెలిపారు. అంతేకాకుండా అంతిమంగా విద్యార్థి ఉద్యోగ అవకాశాలను మరింతగా పెంచుకోగలడని పేర్కొన్నారు. తమ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు అమెజాన్, లాయిస్, సిస్కో, లాటెంట్ వ్యూ అనలిటిక్స్, ఈపామ్ వంటి ప్రముఖ బహుళజాతి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. వీరందరూ ప్రఖ్యాత సంస్థలైన టీసీఎస్, ఐబీఎం, విప్రో, హెసీఎల్, సీటీఎస్, ఇన్ఫోసిస్, ఐటీసీ వంటి తదితర 65 సంస్థల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంస్థలు వర్సిటీలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామన్నారు. 90 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాల్లోను, 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత చదువులకు విదేశాలకు వెళుతున్నారని వెల్లడించారు.

"సివిల్స్ కోచింగ్ కూడా అందిస్తున్నాం: రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ బీటెక్ కోర్సుతోపాటుగా ఆసక్తి ఉన్న విద్యార్థులకు సమాంతరంగా సివిల్స్ కోచింగ్ కూడా ఇస్తోందని తెలిపారు. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన కోచింగ్‌ను కూడా తమ యూనివర్సిటీ ఇస్తున్నదని చెప్పారు.

### ఇన్నోవేటర్స్, ఇంక్యుబేషన్ సెంటర్లు

విద్యార్థులకు వచ్చే అద్భుత ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు వీలుగా విజ్ఞాన్‌లో ఇన్నోవేటర్స్ క్లబ్ ఉందని, ఇది ఇప్పటికే మంచి ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. వర్సిటీలోని టెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులను భావి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెప్పారు. దీనివల్ల విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా రూపు దిద్దుకునేందుకు కావాల్సిన నైపుణ్యాన్ని ఒడిసిపడుతున్నారని వివరించారు. ఈ వ్యాపార నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల వల్ల చాలా మంది విద్యార్థులు ప్రయోజనం పొందారని తెలిపారు. ప్రధాని ఇచ్చిన మేక్ ఇన్ ఇండియా నినాదంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ రూ.4 కోట్లతో విజ్ఞాన్‌లో రూపుదిద్దుకున్నదని తెలిపారు. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతోందని చెప్పారు.

### పలు సంస్థలతో ఒప్పందం

విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బందిలో పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలు పెరిగేందుకు 12 దేశాలకు చెందిన యూనివర్సిటీలతో తాము అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. ఆంగ్లభాషా నైపుణ్యానికి సంబంధించిన పెట్, బెక్ పరీక్షలలో తమ యూనివర్సిటీకి చెందిన 90 శాతం మంది విద్యార్థులు అత్యద్భుత ప్రదర్శన కనబరుస్తున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీ చేపట్టిన పలుపరిశోధనా ప్రాజెక్టుల కోసం కేంద్రప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం అందజేసిన రూ.20 కోట్ల నిధులతో పరిశోధనలు జరుగుచున్నవని చెప్పారు. గడిచిన 5 సంవత్సరాలలో తమ ఫ్యాకల్టీ 4000కు పైగా రీసెర్చ్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు.

"రూ.48 కోట్లకు పైగా విలువైన ఫీజు రాయితీ

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో తమ యూనివర్సిటీ ఎప్పుడూ ముందుంటుందని డైరక్టర్ అడ్మిషన్స్ ఏ. గౌరిశంకర్ రావు తెలిపారు. గతేడాది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం అన్ని కోర్సుల్లో రూ.48 కోట్లకు పైగా స్కాలర్‌షిప్స్ ఇచ్చామన్నారు. వీటితోపాటు సామాజిక బాధ్యతగా భావించి తమ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ గత ఏడాది నుంచి 25 శాతం ఫీజు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్, డైరక్టర్ అడ్మిషన్స్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఏ. గౌరిశంకర్ రావు పాల్గొన్నారు.

### ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి అడ్డుకుంటున్నా మైదాన ప్రాంత నాయకుల జెండాలు మొయ్యడం

# ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు అవసరమా

### డా జాడి రామరాజు నేత

ఏటూరునాగారం /నవంబర్ 11(జనం రిపోర్టర్): ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ని అడ్డుకొని ఆదివాసీ దళిత బహుజన వర్గాలపై పెత్తనం చేసిస్తున్నా మైదాన ప్రాంతం నాయకులు మనకు అవసరమా అన్నారు అదేవిదంగా 1952 ములుగు నియోజకవర్గం ఏర్పాటు చేసిన నాటి మొదటి ఎమ్మెల్యే హన్మాంతరావు నుండి నెటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి వరకు మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతాలకు ఎమ్మెల్యే గా దిగుమతి చేసుకున్నవారే కాబట్టి ఈ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలు నివాచించే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి ని అడ్డుకుంటున్నారనేది ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంత ప్రజలు తెలుసు కోవలసిన అవసరమా ఉన్నదని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం మండలంలో ఐటీడీఏ ఉన్నప్పటికీ అభివృద్ధికి మాత్రం ఏటూరునాగారం మండలం లోని గ్రామాలకు పోవడానికి రోడ్లు లేక పోవడానికి మైదాన ప్రాంత నాయకులు కదా అని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ తెరాస పార్టీ నాయకులు మైదాన ప్రాంతనాయకుల మాటలు నమ్మి మన ప్రాంతాన్ని అభివృద్ధి కి దూరం చెయ్యకూడదాన్నారు అదేవిదంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా ఆదివాసీ బిడ్డ గా చిత్త శుద్ధి ఉంటే ఏటూరునాగారం బస్సు డిపో నిర్మాణం కోసం 10కోట్ల రూపాయల నిధులు కేటాయించండి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి గా ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యాంగా పోరాటం చేసిన నాయకురాలుగా శ్వాశ్వత అంగన్వాడీ బిల్డింగ్స్ తడ్వాయి మంగపేట ఏటూరునాగారం కన్నాయిగూడెం గంగారాం కొత్తగూడ మండలాలలో అంగన్వాడీ కేంద్రాలు ఉన్నప్పటికీ శ్వాశ్వత బిల్డింగ్స్ లేక పోవడం వలన గర్భిణీ లకు పోషక పదార్థాలను అందచేయ్యడానికి అంగన్వాడీ టీచెర్స్ అనేక



ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి బిల్డింగ్స్ నిర్మించండి అని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం గ్రామపంచాయతీ 2011 జనాభా లెక్క ప్రకారం 20138 ఉన్నప్పటికీ మున్సిపాలిటీ కాకుండా అడ్డుకున్న పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలకు అవసరమా అన్నారు. నాడు కెసిఆర్ ప్రభుత్వం జిల్లాకేంద్రం గా ఏటూరునాగారం ఐటీడీఏ నుండి పరిపాలన చేస్తే అన్ని మండలాల కు సమాన దూరం ఉంటదని నాటి ప్రభుత్వ అధినేత కెసిఆర్ అంటే నాటి తెరాస జడ్పీచైర్మన్ నేటి మంత్రి ఏజెన్సీ ప్రాంతం లో జిల్లా కలెక్టర్ ఉంటే ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు అభివృద్ధి అవుతే మైదానం ప్రాంత నాయకురాలుకు మనగాడా ఉండదని అడ్డుకున్న చరిత్ర ఇప్పుడు ఉన్నా మంత్రి కదా అని అన్నారు కానీ ఓట్లేసిన ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు నివాచించే ప్రాంత అభివృద్ధి గురించి పట్టించుకోకుండా అడ్డుకుంటున్నా మైదాన ప్రాంత నాయకులు మన ప్రాంతానికి అవసరమా ఏజెన్సీ ప్రాంత నాయకులు మేధావులు ఉద్యోగం నిరుద్యోగులు ఒక్క సారి ఆలోచించండి ఏటూరునాగారం లో ఐటీడీ ఎ ఉన్నా మాట నిజమే కానీ అభివృద్ధి కి ఏజెన్సీ ప్రాంతాలు దూరం అయినా మాట నిజామా కదా ఆలోచించండి ఈ ప్రాంతాల్లో కన్నాయిగూడెం కాంతానపల్లి ఇలాపురం చలపాక దొడ్ల మల్యాల కొండాయి లో బ్రిడ్జిలు కానీ రోడ్లు లేక పోవడానికి మైదాన ప్రాంత నాయకులు కదా ఒక్క సారి ఆలోచించండి మైదాన ప్రాంత నాయకులు వేసే బిస్కిట్లకు ఆశపడి మన ప్రాంతాని మోసం చేస్తున్నా కాంగ్రెస్ తెరాస పార్టీ నాయకులు ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు అవసరం మా కదా అనేది ఆలోచించాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# నేడు అమరచింతలో మెగా ఉచిత వైద్య శిబిరం

అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 11 జనం రిపోర్టర్: స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నేడు అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 11:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ నిర్వాహకులు తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో అన్ని జబ్బులకు సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్యులచే ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి, ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షిస్తారని తెలిపారు.. జనరల్ సర్జన్, కంటి వైద్య పరీక్షలు, చిన్నపిల్లల డాక్టర్లు, దంత వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ సంబంధించిన డాక్టర్లు, జనరల్ మెడిసిన్ బిపి, షుగర్ కు సంబంధించిన డాక్టర్లచే పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అమరచింత పట్టణంలోని ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరమును వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా పరిషత్ హై స్కూల్ గేటు పక్కన ఉన్న సత్యం జనరిక్ మెడికల్ స్టోర్ సెల్ నెంబర్ 9703662209 సంప్రదించాలని సత్యనారాయణ కోరారు.

# అమరచింతలో జాతీయ విద్య దినోత్సవవేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 11 జనం రిపోర్టర్: స్వాతంత్ర సమరయోధుడు తొలిభారత విద్య శాఖ మంత్రి భారతరత్న గ్రహీత మౌలానా అబుల్ కాలం అజాద్ గారి 136వ జయంతిని అమరచింత మైనారిటీ నాయకులు అయూబ్, తౌఫిక్, పాష , స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు, ఈ సందర్భంగా అజాద్ జీవితాన్ని మానానిజాజీవటంలో స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు, నాయకులు మాట్లాడుతూ విద్య వ్యవస్థలో ఎన్నో ఎనలేని సేవలు యూనివర్సిటీ ని భారత దేశానికి పరిచయం చేసారు అని తెలిపారు. అనంతరం ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సైమా నాజ్ మహిళా ఉపాధ్యాయురాలు రషీదా ఉన్నిసా బేగం జహీదా బేగం ముస్లిం మైనార్టీ సభ్యులు ఆసు అక్బర్ అలీ ఫయాజు దస్తగిరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి



బాపట్ల **/నవంబర్ 11(జనం రిపోర్టర్):** భారతరత్న భారత ప్రభుత్వ మొదటి విద్యా శాఖ మంత్రి భారతరత్న భారత ప్రభుత్వ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా సోమవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఎంపిడిఓ బి. బాబు రావు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఎంపిడిఓ బాబు రావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటం లో అబుల్ కలాం పాల్గొనడమే గాకుండా, భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక కొత్త మార్పులు తీసుకు వచ్చి విద్యాభివృద్ధికి దారులు వేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి కె. లావణ్య, ఎపిఓ లక్ష్మి నారాయణ, ఎంఆర్ సి శశి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ నాయక్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. సందర్భంగా సోమవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఎంపిడిఓ బి. బాబు రావు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఎంపిడిఓ బాబు రావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటం లో అబుల్ కలాం పాల్గొనడమే గాకుండా, భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక కొత్త మార్పులు తీసుకు వచ్చి విద్యాభివృద్ధికి దారులు వేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి కె. లావణ్య, ఎపిఓ లక్ష్మి నారాయణ, ఎంఆర్ సి శశి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ నాయక్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎం డి ఆర్ ఫౌండేషన్ పేదలకు అభయహస్తం




పటాన్చెరు నియోజకవర్గం, నవంబర్ 11,జనం రిపోర్టర్: పేద, మధ్యతరగతి, వృద్ధులు, విదవలు, ఇంటికి ఎలాంటి పెద్ద దిక్కు లేకుండా ఉంటున్న ప్రజలు ఆకలితో అల్లాడకుండా చూడాలనే గొప్ప ఉద్దేశంతో ఎండిఆర్ ఫౌండేషన్ ప్రతి నెలా నిత్యావసర సరుకుల కిట్లను అందిస్తోంది. ఇందులో భాగంగా పేదలకు ఎం డి ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు తన చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. కూలీ నాలీ చేసుకొని బతికే పేదలకు నిత్యావసర సరుకుల ఖర్చు భారం తగ్గించేలా ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. గత కొన్నేళ్లుగా ఈ పంపిణీ సజావుగా కొనసాగుతోంది. ప్రతి నెలా ఇలా సరుకులు ఇవ్వడం వల్ల తమకు గొప్ప ఊరట దక్కుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నాటు సారా తయారీ విక్రయాలపై ప్రశ్నించని జనసేన




రేపల్లె నవంబర్ 11 జనం రిపోర్టర్ : రేపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళాలని.., రోడ్లు నిర్మాణ పనులతో మరియు మున్సిపాలిటీ వ్యవస్థను సరిచేస్తూ రేపల్లె నియోజకవర్గ రూపురేఖలు మార్చాలని రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ తహతహలా దుతున్నారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసం శెట్టి మహేష్ అన్నారు సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాటుసారా తయారీ బట్టీలను ధ్వంసం చేశామని ఎక్సైజ్ శాఖ వారు వార్తలకెక్కడం బాధాకరమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం వలన రేపల్లె లంక గ్రామాల్లో నిజాంపట్నం మండలంలోని మారుమూల గ్రామాల్లో మరియు నగరం సర్కిల్ లోని చినమట్లపూడి, నాగళ్ళవారి పాలెం తదితర ప్రాంతాల్లో నాటుసారా తయారీ విచ్చలవిడిగా జరిగేదని.., ఇప్పుడు కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం వైన్ షాపుల ద్వారా అందిస్తున్నా సరే నాటుసారా తయారీ జరుగుతుందంటే అది కేవలం ఎక్సైజ్ శాఖ వారి వైఫల్యమేనని తెలియజేశారు. నాటుసారా తయారీ సంఘటనలపై, బెల్టుషాపుల వ్యవహారంపై స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ గారు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు జనసేన మహేష్ స్పష్టం చేశారు.చట్టబద్ధంగా వైన్ షాపులు నిర్వహిస్తూ.., అనుమతులు లేని బెల్టుషాపులకు మద్యం బాటిళ్ల సరఫరా చేస్తున్న వైన్ షాపుల మీద చర్యలు తీసుకోవాలని మహేష్ అధికారులను కోరారు. కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అత్యుత్సాహం తో ఎవరైనా కూటమి నాయకుల ప్రవర్తిస్తే జనసేన ఖచ్చితంగా మాట్లాడుతుందని, ప్రశ్నిస్తుందని మహేష్ తేల్చి చెప్పారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. అనగాని సత్యప్రసాద్ సంపూర్ణ మద్దతుగా ఉంటూ పరిపాలన ప్రజలు హర్షించేలా ఉండటానికి జనసేనపార్టీ తరపున మా వంతు కృషి చేస్తామని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు రాజకీయాల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని సంపాదించడమే ధ్యేయంగా ఉండకూడదని, వ్యవస్థలను సరిచేసేలా స్థానికంగా కూటమి ప్రభుత్వానికి మచ్చతెచ్చే అంశాలైన నాటుసారా , బెల్టు షాపుల వివరాలు సేకరించి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి తగు చర్యలు తీసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో జనసేనపార్టీ నాయకులు ఈపూరి సురేష్, మలిశెట్టి సాయి,పేరంశెట్టి వాసు, అల్లంశెట్టి గోవర్ధన్, పరిశా పవన్ కళ్యాణ్ మరియు భూపతి కోటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) సుధీర్ అధికారులకు ఆదేశించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (జనం రిపోర్టర్): సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 125 మంది దరఖాస్తు చేసుకున్నారని వద్దనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి లో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 125 అర్జీలకు గాను డి ఆర్ డి ఏ శాఖ, మరియు ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ .శ్రీనివాస్, ఆర్.డి.ఓ. వాసుచంద్ర, డిపిఓ. జయసుధ, ఏవో ఫరీన ఖాతుమ్, తాసిల్దారు దీపక్ జాన్సన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగాన్ని ఆదుకోవాలి



నార్పల**/నవంబర్ 11(జనం రిపోర్టర్):** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతాంగానికి 20 వేల ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ తహసిల్దార్ అరుణకుమారికి సోమవారం వినతిపత్రాన్ని అందించారు. రైతాంగం కరువు కోరల్లో చిక్కుకొందని రవి సీజన్లో పంట సాగు చేసుకోలేని దుస్థితిలో రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక చేయూత అందించాల్సిన ఆవశ్యకత ఉందని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మాబు, సంజీవరాయుడు, నరసింహారెడ్డి, శ్రీదేవి, ఎన్. సంజీవరాయుడు, రమణారెడ్డి, రసూల్ బి పాల్గొన్నారు.

# భారత దేశంలో దున్న పోతుకు ముకుతాడు వెయకుంటే చరిత్ర గతి మారుతుంది

### న్యాయ వేదిక హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమా రాజేందర్



హసన్ పర్తి మండలం **/నవంబర్ 11(జనం రిపోర్టర్):** హన్మకొండ హసన్ పర్తి లో ఒక మహిళా కార్యక్రమంలో ఉమా మాట్లాడుతూ దేశంలో కులవృత్తుల ను చరిత్ర సంస్కృతిని సాంప్రదాయాలను గొప్ప గా బావిస్తారు కుల వృత్తులు మైగ్రేట్ అయిన దాఖలాలున్నాయి కులం మైగ్రేట్ కాలేదు గౌడ చేనేతలు పశువుల కాపరులు భారత దేశంలో ఇస్కాన్ భక్తులు శ్రీ కృష్ణుడిని దైవంగా ప్రపంచమంతా బావిస్తారు అక్కడ శ్రీ కృష్ణుని ఫోటో తో పాటు గోవులను ప్రదర్శిస్తారు గోవును యదు వంశీయులు తమ పేటెంట్ గా చెప్పుకొంటారు శ్రీకృష్ణునికి గోవుకు సంబంధమున్నది అని బావిస్తారు కాని దున్న పోతు ఫోటో శ్రీకృష్ణుని ఫోటో ను ఇస్కాన్ భక్తులు ప్రదర్శించిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడ లేదు మహా భారతంలో శ్రీకృష్ణుడు వహించిన రాయబారం లో పాండవులకు ఐదుగురు అన్న దమ్ములకు ఐదూళ్ళు ఇచ్చినా చాలు అని హక్కుల ప్రస్తావన వచ్చింది ఇప్పుడు బీసీలు తమ వాటా గురించి పోరాటం చేస్తున్నారు కాని కుల బలం నిరూపణకు ఐక్యం కావడానికి రాజకీయంగా ఎదగడానికి శ్రీకృష్ణుని ఫోటో ప్రక్కన ప్రపంచ ప్రజలు దైవంగా భావిస్తున్న గోవును ప్రదర్శించడం లో తప్పులేదు కాని దున్న పోతు బొమ్మ పెట్టడం బాధాకరం దున్న పోతు సంస్కృతికి ముకుతాడు వేసి చరిత్ర వక్రీకరణ జరుగకుండా చూడాలని ఉమా రాజేందర్ భారతీయులను కోరుచున్నారు

# 18వ తేదీన ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ



నార్పల/నవంబర్ 11(జనం రిపోర్టర్): ప్రజా సమస్యల పరిష్కారానికి 18వ తేదీన గ్రామ సచివాలయాల వద్ద ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తామని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర తెలిపారు. సోమవారం సిపిఐ నాయకులు, ఏపీ రైతు కార్మిక సంఘం నాయకులు కలిసి కరపత్రాల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గంగాధర మాట్లాడుతూ..18వ తేదీ నుండి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తామని, 20వ తేదీ నుండి విద్యుత్తు చార్జీలపై ఉద్యమాలు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, సహాయ కార్యదర్శి చేపల రామాంజి, సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, నారాయణప్ప, గూగూడు యంగప్ప, శీనా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని తొలగించే ప్రసక్తే లేదు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం/**నవంబర్ 11(జనం రిపోర్టర్):** కొండాపూర్ డివిజన్,రాజీవ్ కాలనీ (వడ్డెర బస్తీ) లో గత 40 ఏళ్లకు పైగా ఆలయం ఉండగా అందులో గత కొన్ని నెలల క్రితం వారు శివాలయం కట్టాలని నిర్ణయించుకుని నిర్మాణం చెప్పట్టడం జరిగింది. ఇప్పుడు ప్రక్కన ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుండగా వారికి రోడ్ ఉన్నదని ఆలయాన్ని తొలగించాలని కాలనీ వాసులను వొత్తిళ్ళకు గురిచేస్తూ పోలీసులతో ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని కాలనీ వాసులు తెలియాజేయగా కాలనీ లోని ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయం ఎన్నో ఏళ్ల నుండి ఉన్నదని ఈరోజు కొత్తగా రోడ్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయాన్ని తొలగించే ప్రసక్తే లేదని ఆలయం జోలికి వస్తే రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాల వారిని కలుపుకుని అడ్డుకుంటామని హెచ్చరించారు, కాలనీ వాసులకు ఏ సమయమైనా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అవసరమైతే కేంద్ర మంత్రి మర్యులు కిషన్ రెడ్డి మరియు,బండి సంజయ్ గార్ల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, మన్యం కొండా సాగర్, స్థానిక కాలనీల వాసులు, తదితరులు పాల్గొన్నారు..

# భవన నిర్మాణ కార్మికునీ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



కుత్బుల్లాపూర్ **/నవంబర్ 11(జనం రిపోర్టర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని శ్రీనివాస్ నగర్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా దుర్గాప్రసాద్ అనే కార్మికుడు గోవా కట్టెలు కడుతుండగా అకస్మాత్తుగా పైనుంచి కిందకి పడిపోయాడు నడుముకి బలమైన గాయాలు కావడంతో అక్కడ ఉన్న కాంటాక్ట్ వెంకటేష్ నిర్లక్ష్యం వల్లే ఏలాంటి సేఫ్టీ లేకుండా భవన నిర్మాణ పనులు చేయించడం వల్ల ఇలాంటి కార్మికులకు గాయాలు ప్రాణాలు పోతున్న పట్టించుకోని భవన నిర్మాణ దారులు... భవన నిర్మాణ కార్మికుడు దుర్గ ప్రసాద్ కి తగ్గిన నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు చాలా ఆందోళన చెందడం జరిగింది... భవన నిర్మాణ పనులు చేస్తున్న దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కర్మకుడికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ కాంటాక్ట్ వెంకటేష్ తో మాట్లాడి, దుర్గ ప్రసాద్ భవన నిర్మాణ కార్మికునికి రావాల్సిన నష్టపరిహారం, హాస్పిటల్ ఖర్చులు ఇవ్వాలని, మొత్తం హాస్పిటల్ ఖర్చులు 30,000, మరియు నష్టపరిహారం 70,000, మొత్తం ఒక లక్ష రూపాయలు, వాళ్ల కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది.. దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో వచ్చి ఒక దేవుడులా మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రావి పుట్టినరోజు వేడుకలు..





**/నవంబర్ 11(జనం రిపోర్టర్):** మాజీ శాసన సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు రావి వెంకటరమణ సోమవారం జన్మదినం సందర్భంగా గుంటూరు ఆయన గృహంలో పలువురు కూటమి శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లి ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రావి వెంకటరమణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రావి జన్మదిన పురస్కరించుకొని గుంటూరు ఆయన గృహం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ రావి వెంకటరమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# మంత్రి అనగాని సత్యప్రసాద్ స్ప్రోక్ల్స్



రేపల్లె **/నవంబర్ 11(జనం రిపోర్టర్):** రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలుకు అద్దం పట్టే బడ్జెట్ ఇది అనిఅన్నారు అభివృద్ధి, సంక్షేమం మేళవింపునకు ప్రతిబింబంగా ఉన్న బడ్జెట్ ఇదిఅన్నారు సీఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి కేశవులు అద్భుతమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారు అని తెలియజేశారు సంపద సృష్టించాలన్న సీఎం ఆలోచనలను ఆచరణలో పెట్టే బడ్జెట్ ఇది అనియన్నారు సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో రెండు పథకాలైన తల్లికి వందనం, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించండం సంతోషకర విషయం అన్నారు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు నీటిపారుదల శాఖకు గత ప్రభుత్వం కంటే రెండు రెట్ల అదనపు నిధులు కేటాయించడం రైతుల్లో ఆనందాన్ని నింపుతుంది అని తెలియజేశారు. రైతులకు ఆదాయాన్ని పెంచే పథకాలకు కూడా ఆరు నుండి పది రెట్లు నిధులు పెంఛా రనీ తెలియజేశారు

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేసిన గడ్డపోతారం గ్రామపంచాయతీ ప్రజలు

### జిన్నారం మండలంలో మున్సిపాలిటీగా గుర్తించిన వాటిని గ్రామపంచాయతీలు గానే ఉంచాలని కోరుతున్నారు



జిన్నారం **/నవంబర్ 11(జనం రిపోర్టర్):** విషయం: గడ్డ పోతారం గ్రామ పంచాయతీ, జిన్నారం మండలము, సంగారెడ్డి జిల్లా గల గ్రామమును పంచాయతీ గానే వుంచుట గురించి విన్నపము. మేము అనగా గడ్డ పోతారం గ్రామము. జిన్నారం మండలము, సంగారెడ్డి జిల్లా లో గల గ్రామ ప్రజలము అందరము కలిసి విన్న వించుకుంటున్నది మా యొక్క విజ్ఞప్తి ఏమనగా గ్రామము ను మున్సిపల్ కింద మార్చటానికి ప్రయత్నిస్తున్నారు అని తెలిసింది. మా గ్రామములో కంపనీలు కలవు, కెమికల్ కంపనీల వలన వాయు కాలుష్యం, జల కాలుష్యం లో వలన విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నవి. వైద్యం చేయించుకొని పరిస్థితులు వున్నవి, మున్సిపాలిటి కనుక ఏర్పడితే మా గ్రామ ప్రజలకు జీవన ఉపాధి ఏ విధముగా లేదు మరియు వ్యవసాయం కూడ చేసుకోలేని పరిస్తితి వుంది కావున మా గ్రామము మున్సిపల్ కిందకు అవుతే మేము ఇంటి పన్ను, వాటర్ టాక్సీ కట్టలేకపోతాము. మరియు మా గ్రామము లో ఇల్లు కూడ కట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామ ప్రజలు చాల ఇబ్బంది పడవలసి వస్తుంది. కావున మా యొక్క గ్రామ ప్రజల పరిస్తిని దృష్టిలో పెట్టుకొని మా గ్రామమును పంచాయతీ కిందనే వుండే విధముగా అధికారులతో మాట్లాడి మాకు సరియగు న్యాయం చేయగలరని మా యొక్క మనవి. గడ్డ పోతారం గ్రామ పంచాయతీ ప్రజలు



# రావికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగూర్ భాషా.

పొన్నూరు **/నవంబర్ 11(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన షేక్ నాగూర్ భాషా సోమవారం గుంటూరులోని రావి వెంకటరమణ స్వగృహంలో ఆయన జన్మదినం సందర్భంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి పేద, బడుగు, బలహీనవర్గాల కు అండగా నిలవాలని ఈ సందర్భంగా రావిని భాషా కోరారు. ప్రత్యేకంగా గుంటూరు వచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగూర్ భాషను రావి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి టిడిపి మండల అధ్యక్షులు మునిసెట్టి నాగు చేతుల మీదుగా లక్ష రూపాయలు చెక్ ఆలయా కమిటీ అందజేత



**కుక్కునూరు/నవంబర్ 11(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇటీవల లక్ష రూపాయలు చెక్ అందజేశారు. టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు మునిశెట్టి నాగు చేతుల మీదుగా ఆలయ కమిటీకి అందజేశారు. కుక్కునూరు మండలం సీతరమననగరం గ్రామంలో హరిజన వాడ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఏలూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారు విరాళంగా ఇచ్చిన1,00,000/ రూ లు ను కుక్కునూరు మండల పార్టీఅధ్యక్షుడు



మూలిసెట్టి . నాగేశ్వరరావు (నాగు) గారి చేతుల మీదుగా ఆలయ కమిటీ వారికి అందజేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దాడి. భూషణం గారు,చుంచు. సత్యనారాయణ గారు, తాతా. రామారావుగారు %వీణ%. హాఫిజ్ గారు తాండ్రా వెంకన్న గారు మొపర్తి. సతీష్ మొపర్తి సురేష్ కొమ్ము. రాము రాయి రావణ సర్పంచ్. శ్రీదేవి %ఎజ్ఓ% కొమ్ము రమాదేవి ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి భారీ కేటాయింపులు చేసింది సర్కార్

### ఎన్నికల హామీల అమలుకు అద్దం పట్టే బడ్జెట్ ఇది ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/నవంబర్ 11(జనం రిపోర్టర్):** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్పై నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పందించారు. సోమవారం కాకానీ నగర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేసారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో రెండు పథకాలైన అమ్మ ఒడి, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించండం సంతోషకర విషయమన్నారు. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు నీటిపారుదల శాఖకు గత ప్రభుత్వం కంటే రెండు రెట్ల అదనపు నిధులు కేటాయించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం మేళవింపునకు ప్రతిబింబంగా ఉన్న బడ్జెట్ ఇది అని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్ను ప్రవేశపెట్టారన్నారు. సంపద సృష్టించాలన్న సీఎం ఆలోచనలను ఆచరణలో పెట్టే బడ్జెట్ ఇది అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మరో రెండు పథకాలైన అమ్మ ఒడి, ఉచిత బస్సు పథకానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించండం సంతోషకర విషయమన్నారు. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చేందుకు నీటిపారుదల శాఖకు గత ప్రభుత్వం కంటే రెండు రెట్ల అదనపు నిధులు కేటాయించడం రైతుల్లో ఆనందాన్ని నింపుతుందన్నారు. రైతులకు ఆదాయాన్ని పెంచే పథకాలకు కూడా ఆరు నుంచి పది రెట్లు నిధులు పెంచారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

## నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలను నడపాలి

**రేపల్లె /నవంబర్ 11(జనం రిపోర్టర్):** నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల 12 ప్రైవేటు మద్యం దుకాణం లీజుదారులతో సోమవారం ఉదయం నగరం లోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు సమావేశం జరిగినది.ఈ సమావేశంలో మద్యం దుకాణం లైసెన్సిదారులతో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మార్టురి.శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎక్సైజ్ నిబంధనలు తప్పక పాటించవలెనని, మద్యం దుకాణాల సమయపాలన పక్కగా అమలుపరచాలని ,ఎం ఆర్ పి ధరలకే అమ్మాలని ,ఎ వ్యక్తికైనా పరిమాణం తో సంబంధం లేకుండా 3 బాటిల్స్ లోపు మాత్రమే అమ్మవలెనని ,బెల్ట్ షాపులు ప్రోత్సాహించడం కానీ బెల్ట్ షాపులుకి మద్యం సప్లై చేయడం కానీ చేయకూడదని ,ప్రతి షాపులోనూ ఎం ఆర్ పి రేట్లకే మద్యం అమ్మబడునాని బోర్డులు పెట్టాలని ,అదే విధంగా 21 సం. దాటానివారికి మద్యం అమ్మబడదు అని బోర్డు పెట్టవలెనని ,పాపులర్ బ్రాండ్స్ ఈ ఎం ఆర్ పి రెట్ల పట్టిక షాపు నందు విధిగా ప్రదర్శించవలేనని ఆదేశించడమైనది.ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మట్లాడుతూ నాటు సారా తయారిదారులకు మిద వారికీ నల్ల బెల్లం అమ్మేవారి మిద ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు.అదే విధంగా కల్లు దుకాణాలన్నిటిని పరిశిలించి ఎటువంటి నిబంధనల ఉల్లంఘించకుండా చుస్తమన్ను.ఈ సమావేశం లో స్టేషన్ పరిధిలోని లైసేన్సిదారులు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్ష రాష్ట్ర అభివృద్ధికి అద్దం పట్టేలా బడ్జెట్ టిడిపి మండల అధ్యక్షులు మునిశెట్టి నాగు



**కుకునూరు/నవంబర్ 11(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం టిడిపి మండల అధ్యక్షులు మునిసెట్టినాగు మాట్లాడుతూ అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు రాష్ట్ర అభివృద్ధికి అద్దం పట్టేలా ఉందని టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు ములిశెట్టి. నాగేశ్వరరావు (నాగు)అన్నారు. బడ్జెట్ పై స్పందిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన మొట్టమొదటి వార్షిక బడ్జెట్లో కేటాయింపులు ప్రాధాన్యాలుగా చూస్తే విద్య వైద్య వ్యవసాయ రంగాలకు మంచి కేటాయింపులు చేశారని, ఆరోగ్య రంగానికి 19 వేల కోట్లు వ్యవసాయ రంగానికి 43,500 కోట్ల కేటాయింపు చేయడం హర్షనీయమని అన్నారు. అలాగే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కోసం 17 వేల కోట్లు కేటాయించడం గ్రామాల అభివృద్ధికి కోటం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ సందర్భంగా అర్థమవుతుందని అన్నారు. రోడ్లు, భవనాలకు సంబంధించి దాదాపు పదివేల కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విషయమని నాగు అన్నారు.

## నాటు కోళ్ళఫారం దగ్ధం..



**మొగల్తూరు /నవంబర్ 11(జనం రిపోర్టర్):** మండలంలోని కొత్తోట గ్రామానికి చెందిన కవురు గోపన్నకు చెందిన నాటు కోళ్ళఫామ్ ఆదివారం రాత్రి దగ్ధమైంది. బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం తమ గ్రామంలో సుమార్లు 80 కోడి పిల్లలతో పాటు సంక్రాంతి పండుగకు సంబందించి నిర్వహించే కోడి పందాలకు పందెం కోళ్ళను మేపుతున్నానన్నారు. అయితే ఆదివారం రాత్రి కోళ్ళ ఫామ్ దగ్ధమవుతుందని గ్రామస్తులు తనకు సమాచారం అందించడంతో తాను వెళ్ళి చూసే సరికి కోళ్ళఫామ్ పూర్తిగా దగ్ధమైందన్నారు. దీంతో తనకు సుమారు రూ.4లక్షలు నష్టం వాటిల్లిందని ఈసంఘటనపై మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు బాదితులు తెలిపాడు.

## యాప్ ల లో నష్టపోతే మూడు గంటల్లో రికవరి

### మొగల్తూరు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజి జివిజి ఆశోక్ కుమార్



మొగల్తూరు,నవంబరు11. జనం రిపోర్టర్: సైబర్ క్రైమ్ ల్లో నగదు నష్టపోయిన వారు టోల్ నంబర్ 1903కి ఫిర్యాదు చేస్తే మూడు గంటల్లో ఆనగదు ట్రాన్సఫర్ కాకుండా సహాయపడేందుకు వెసులుబాటు కల్పిస్తున్నట్టు ఏలూరు రేంజ్ ఐజి జివిజి ఆశోక్ కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవరం మొగల్తూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి విలేకరులతో మాట్లాడారు. నష్టపోయిన బాదితుడు సమాచారంను బ్యాంకు అధికారులతో ఆఖాతాను. లాక్ చేయించి ఆనగదును కోర్టుద్వారా బాదితుడుకు అప్పగిస్తామన్నారు. బెట్టింగ్ యాప్లో విద్యార్థులు, యువకులు ఎక్కువగా నష్టపోతున్నారని వారి తల్లితండ్రులు వారి మోబైల్ తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఒరిస్సా రాష్ట్రం నుండి విశాఖ మీదుగా వచ్చే గంజాయిని తరలివంచే ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టడమే కాకుం డా వాటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒరిస్సా పోలీసులకు గంజాయిపై ఇక్కడ నమోదైన వ్యక్తుల వివరాలు పంపామని అలాగే విశాఖ ప్రాంతం నుండి ఇక్కకు సరఫరా చేసే వారి వివ రాలు ఆ రేంజ్ కు పంపి గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఒరిస్సా, విశాఖ పోలీస్ యంత్రాంగంతో కోఆర్డి నేట్ చేసుకుని గంజాయి సరఫరా నిర్మూలనకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని షీ టీమ్, మహశక్తి టీమ్, మహిళా పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యువతులపై వేదింపులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా ప్రయివేట్ వ్యక్తుల భాగస్వామ్యంతో నిర్దే శిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై దృష్టి సారించామన్నారు. జాతీయ రహదారులపై తరచూ ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ కమిటీ అధికారులతో సమావేశమై తగు నిర్ణయం తీసుకుంటామ న్నారు. ఆయన వెంట ఎస్సీ అద్నాన్ నయీమ్ అస్మి, ఏఎస్పీ ఎన్బికె మురళీ కృష్ణ, సిఐ దుర్గా ప్రసాద్, ఎస్ఐలు జి.వాసు, నాగలక్ష్మి తదితరులున్నారు.

## జిల్లా కలెక్టర్ పై దాడి హేయమైన చర్య బాధ్యులను కఠినంగా శిక్షించాలి టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం, ఏ రాములు డిమాండ్..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 11(జనం రిపోర్టర్):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పృథిక్ జైన్ మరియు కాడ అధికారులపై వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగిచర్ల గ్రామంలో జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మరియు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఫార్మసీ సిటీ నిర్మాణంలో భాగంగా భూసేకరణ విషయమై ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో భూమిని కోల్పోతున్న రైతులతో, గ్రామస్తులతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ పృతిక్ జైన్ పై మరియు జిల్లా అదనపు కలెక్టర్సుపై, కాడఅధికారులు, ఎమ్మార్వోలు ఆర్డీవో ,తదితర అధికారులపై గ్రామస్తులు అ ప్రజాస్వామికంగా దాడికి దిగడం హేయమైన చర్య అని, దాడిలో పాల్గొన్న వారు ఎంతటి వారైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని టీఎస్ యుటిఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం ఏ రాములు డిమాండ్ చేశారు

### చెడు అలవాట్లకు దూరంగా ఉండి

## కెరీర్ పై విద్యార్థులు దృష్టి పెట్టాలి

### మస్తీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన



**అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 11(జనం రిపోర్టర్):** విద్యార్థులు ఇచ్చాదు అలవాట్లకు దూరంగా ఉండి కెరీర్ పై దృష్టి పెట్టి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆత్మకు సిఐ శివకుమార్ ఎస్ఐ సురేష్ అన్నారు. సోమవారం అమరచింత మండలం ముష్టిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివకుమార్ విద్యార్థి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. చెడు, మంచి అలవాట్లు విద్యార్థుల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వివరించారు. అలాగే అమ్మాయిలను గౌరవించాలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై పూర్తిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్లు ఎప్పటికీ వాహనాలు నడపరాదని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ హెచ్ఎం వెంకటన్న ఉపాధ్యాయులు ప్రభాకర్ రామన్ గౌడ్ క్రాంతి కుమార్ వెంకటేశ్వరమ్మ శ్రావణి రాజేష్ పాల్గొన్నారు.

## గ్రామం జయగిరి టు హసన్ పర్తి ప్రయాణంలో మార్పులు







**హసన్ పర్తి మండలం /నవంబర్ 11(జనం రిపోర్టర్):** హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరి ప్రజలకు తెలియజేయునది ఏమనగా హసన్ పర్తి రైల్వే రోడ్ పనులు జరుగుతున్నవి కనుక రైల్వే గేటు బందు చేయడం జరిగింది వివిధ గ్రామాల ప్రయాణికులు గమనించగలరు ముఖ్యంగా జయగిరి టు హసన్ పర్తి వెళ్లే ప్రయాణికులు దీనిని గమనించి తమ ప్రయాణాలను జయగిరి టు మునుపల్లి, చింతగట్టు,మీదుగా వెళ్లాలని తెలియజేస్తున్నాము, మరియు జయగిరి టు అనంతసాగర్ గ్రామం లోనుండి హసన్ పర్తి కి చేరుకోగలరు,మరియు గ్రామం జయగిరి టు ఎల్లాపూర్ గ్రామంలో నుండి హసన్ పర్తికి వెళ్లగలరు దీనిని గ్రామ ప్రజలు గమనించాలని రైల్వే అధికారులు తెలియజేశారు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి హేయమైన చర్య

### విధులను బహిష్కరించిన కోట్ పల్లి రెవెన్యూ అధికారులు




కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 11): లగచర్లలో అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న అని రెవెన్యూ అధికారులు అన్నారు. ఫార్మా కంపెనీ భూ సేకరణ ప్రక్రియలో భాగంగా దుద్యాల మండలం లగచర్ల గ్రామసభలో పాల్గొనడానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, కాడ ప్రత్యేక అధికారి కే వెంకట్ రెడ్డి, కొడంగల్ తాసిల్దార్ విజయ్ ఇతర రెవెన్యూ అధికారులపై చేసిన దాడిని కోట్ పల్లి మండల రెవెన్యూ అధికారులు నిరసిస్తూ... విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా కోట్ పల్లి తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారులపై భౌతిక దాడులు చేయడం ఏమైనా చర్యగా గుర్తు చేస్తూ.. ఇలాంటి సంఘటనలు అధికారులపై జరుగుతే ఎలా విధులు నిర్వహిస్తామని భయాందోళనకు గురి అయ్యారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు



(కాకుమాను నవంబర్ 11 జనం రిపోర్టర్): మండల కేంద్రము కాకుమాను మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు జరిగాయిని మండల విద్యాశాఖాధికారి కె.ఎఫ్ కెన్నెడీ సోమవారం తెలిపారు. ఈ వేడుకలో కెన్నెడీ పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి ,భారతరత్న అయన మౌలాన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రతి సంవత్సరం విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని,ఆయన భారతదేశంలో అనేక విద్యా సంస్కరణలు,సాంకేతిక విద్యా,విశ్వ విద్యాలయాలు నెలకొల్పిన ఆద్యుడని విద్యాశాఖాధికారి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయనని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి - 2 కె.విజయ్ భాస్కర్,ఉపాధ్యాయు లు మరియు విద్యార్దులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం జన్మదిన వేడుకలు







పొన్నూరు నవంబర్ 11. జనం రిపోర్టర్: స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి బహుభిషా కోవిదుడు విద్యావేత్త డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు కార్యక్రమాన్ని సోమవారం పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అబుల్ కలాం ఆజాద్ ఈ దేశానికి చేసిన సేవలను ఈ దేశంలో ఆయన చేసిన విద్యావ్యాప్తికి గుర్తుగా నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అబుల్ కలాం అనే బిరుదును కూడా ప్రకటించి ఆయనకు గౌరవం ఇచ్చిందని పేర్కొన్నారు. దేశానికి చేసిన సేవలను కార్యక్రమంలో కూటమి శ్రేణులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ ,మండల కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## సంగీత మొబైల్స్ లో 13 ,42,671రూపాయలు గొల్మాల్



**రేపల్లె /నవంబర్ 11(జనం రిపోర్టర్):** రేపల్లె పట్టణము లోని సంగీత మొబైల్స్ మేనేజర్ అయిన వరిగంచి కమలాకర్ అను అతను సంగీత మొబైల్స్ షాప్ లోని మొబైల్స్ అమ్ముకుని వచ్చిన సొమ్మును కంపెనీకి జమ చేయుకుండా తన సొంతానికి %=ం% 13, 42,671/- రూపాయలు వాడుకుని కంపెని సొమ్మును దుర్వినియోగము చేసినట్లుగా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లా ల సంగీత మొబైల్స్ మేనేజర్ అయిన పులిగా నరేంద్ర కుమార్ ఇచ్చిన రిపోర్ట్ పై రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ %ూా% మల్లిఖార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియపరచినారు...

## జర్నలిస్టు నేత మామిడి సోమయ్య పై తప్పుడు ప్రచారం

### సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

### సైబర్ క్రైం డీసీపీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు నేతలు



**కుత్బుల్లాపూర్ /నవంబర్ 11(జనం రిపోర్టర్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పైన,అదే విధంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, బ్రోచర్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, రాజశేఖర్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు తదితరులు హైదరాబాద్ లో సైబర్ క్రైం డీసీపీ కవిత ను కలిసి ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న తమ సంఘం మీద, అదేవిధంగా మూడున్నర దశాబ్దాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై కొందరు వ్యక్తులు లేనిపోని అభండాలు వేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.




రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తమ సంఘం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన యూసుఫ్ కు సంబంధించిన ఒక అక్రమ కేసు విషయంలో ఇటీవల తాము రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కలిసిన ఫోటో, యూసుఫ్ క్రిమినల్ అంటూ ఫోటో మార్ఫింగ్ చేసి పలు తప్పుడు ఆరోపణలతో బ్రోచర్ ను సృష్టించారని, దానిని సోషల్ మీడియాలో పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వైరల్ చేశారని వారు ఆరోపించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పై తప్పుడు ఆరోపణలతో సోషల్ మీడియాలో బ్రోచర్ ట్రోల్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, దీని వెనుక ఎవరి కుట్ర ఉందో బయటపెట్టాలని వారు సైబర్ క్రైం డీసీపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా, తన్నీరు శ్రీనివాస్, ఈ. చంద్రశేఖర్, జగదీష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. పాండురంగారావు, మాజీ నేషనల్ సభ్యులు పద్మనాభరావు, కంతేటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చినిగిన చొక్కా అయినా తొడుక్కోలి

## కానీ మంచి పాఠ్య పుస్తకం కొనుక్కో






హసన్ పర్తి మండలం నవంబర్ 11 జనం రిపోర్టర్: మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం మరియు జాతీయ విద్యా దినం పురస్కరించుకొని చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పాట పుస్తకం కొనుక్కో అని అన్న కందుకూరి వీరేశలింగం పంతులు ఆలోచనను ఆచరణలో పెడుతూ ప్రవాస భారతీయ వాసవి సంఘం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు దాదాపు 30 వేల రూపాయల విలువగల విలువైన పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ నిర్వహించే విద్యా కార్యక్రమాలను ప్రయోగాత్మక విద్యను సోషల్ మీడియాలో చూసి ప్రభావితులై ముఖ పరిచయం కూడా లేకుండా వారు ఈ పుస్తకాలను పాఠశాలకు కొరియర్లో పంపించడం జరిగింది. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం మరియు జాతీయ విద్యా దినం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ప్రవాస భారతీయ వాసవి సంఘం పంపించిన పుస్తకాలను పరిచయం చేయడం జరిగింది. ఈ పుస్తకాలతో గ్రంథాలయాన్ని విద్యార్థులకు వాడుకలోకి తేవాలని అనుకుంటున్నట్టు ఈ రోజుల్లో సెల్ ఫోన్ లకు అలవాటు పడిన విద్యార్థులు పుస్తకాలకు దూరమై పఠనా శక్తిని కోల్పోతున్నారని ప్రవాస భారతీయ వాసవి సంఘం వారు అందించిన పుస్తకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని సోషల్ మీడియా ద్వారా మా పాఠశాల కార్యక్రమాలను చూసి ఆకర్షితులై గ్రంధాలయం నిర్వహణకు పుస్తకాలను అందించిన ప్రవాస భారతీయ వాసవి సంఘానికి ధన్యవాదాలు తెలియజేశారు

# సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ. సిపిఎం మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు....




రామగుండం/నవంబర్ 11(జనం రిపోర్టర్): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని, ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 నుంచి మేడిపల్లి సెంటర్ అన్నపూర్ణ కాలనీ మీదుగా ఎస్పై కార్నర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా ఈ మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం.రామాచారి, కోశాధికారి ఎన్. బిక్షపతి లు మాట్లాడుతూ..ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలో మొదటిసారి 2024 నవంబర్ 23, 24 తేదీలలో జరుగుతున్న 3వ. జిల్లా మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేయాలని, దానికి స్థానిక ప్రజలు, కార్మికులు, శ్రేయోభిలాషులు అందరూ తమ వంతుగా, ఆర్థిక హార్దిక సహాయ సహకారాలను అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ ర్యాలీ సందర్భంగా మార్క్సిజం, సోషలిజం వర్ధిల్లాలని, సామ్రాజ్యవాదం నశించాలని, అలాగే పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల ఈఎస్ఐ దవాఖానను ఏర్పాటు చేయాలని, ఎన్టిపిసీ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అవినీతిని అరికట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని, బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని తదితర నినాదాలతో హోరెత్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం. రామాచారి, ఎన్.బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, డి. రాఘవరెడ్డి, ఎండి.యాకుబ్, తుంగప్పిండి.మల్లేష్, కాదాసి.మల్లేష్, కే.రాజ్ కుమార్, ఎం.సాంబయ్య కే.శివ మండల రాజయ్య లతో పాటు 100 మంది బైక్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# ఆ రూటులో ఐదు దాటితే లాటి స్ట్రిట్

## వాహనదారులకు సరైన పత్రాలు ఉండాల్సిందే

## మందు చాటు మాటున తాగాల్సిందే

## ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ మాధవరావు



(హనుమంతునిపాడు నవంబర్ 11 జనంరిపోర్టర్ ): ఆ రూటులో సాయంత్రం ఐదు గంటలు దాతిందంటే లాటిస్ట్రిట్ అవుతుంది. ఆటులో వివిధ వాహనాలు తిరగాలన్న,మందు త్రాగి వాహనాలు నడపాలంటే హడాలెత్తాల్సిందే. ఎందుకు అంటే ఆరూటులో పోలీసు బందోబస్త్ పటిష్టంగా ఉంటుంది. ఆరూటు ఎక్కడో కాదు కనిగిరి -వేములపాడు రూటు గురూ. అక్కడ ఎస్ఐ గా పనిచేసేది కే. మాధవరావు అందుకే హనుమంతునిపాడు మండలంలో లా అండ్ ఆర్డర్ స్ట్రీట్ గా ఉంటుంది. మండలంలో ప్రతి రోజు వాహనాలను తనిఖీలు నిర్వహించడంతో సరైన పత్రాలు లేని వాహనదారులు హడలిపోతున్నారు.పత్రాలు సరిగా లేని వాహనాలకు, లైసెన్స్ లేని వాహనదారులకు ఫైన్ లు రాయడం,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తుండటంతో వారు కొంత ఇబ్బది పడుతున్నారు. వారు ఇబ్బంది పడ్డా ఎస్ఐ ఇలా తనిఖీలు నిర్వహించడం వలన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కొంత వరకు తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు. ఈ తనిఖీలు ఇలానే కొనసాగితే రోడ్డు ప్రమాదాలు కూడ తగ్గే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఏది ఏమైనా ఎస్ఐ మాధవరావుకు పోలీసు సిబ్బందికి ఆల్ దా బెస్ట్ చెబుదాం

# నాలాపై నిర్మాణం చేసిన సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి....


### నాలాపై ఉన్న అన్ని నిర్మాణాలపై ఒకే రకమైన చర్య తీసుకోవాలి...

### ఇంచార్జ్ కమిషనర్ ని కోరిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య....




రామగుండం/నవంబర్ 11(జనం రిపోర్టర్): రామగుండం కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా ప్రధాన నాలను కుదించి దానిపై భవన నిర్మాణాన్ని చేపట్టిన, సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ నిర్మాణాన్ని తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య పక్షాన రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎఫ్ సి ఐ ప్రజల అవసరాల రీత్యా వ్యర్థాలను వదలడానికి పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహిస్తున్న ప్రధాన నాలా 30 నుండి 40 ఫీట్లు వెడల్పు ఉండేదని, అయితే ఈ ప్రధాన నాలను సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించడానికి ఐదు నుండి 10 ఫీట్లకు కుదించి ఎలాంటి సెట్ బాక్ వదలకుండా, సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్ వారు భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసాల.నవీన్, సాదుల.శివ రాణవేణి సుధీర్ ఉన్నారు.

# పల్నాటి నాగచైతన్య పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న దద్దాల



(కనిగిరి నవంబర్ 11 జనంరిపోర్టర్ ): వెలిగండ్ల మండలం మొగులూరు పంచాయతీ బూడిద పాలెం లో పల్నాటి వెంకటరెడ్డి, సరస్వతిల కుమార్తె నాగచైతన్య పుష్పలంకరణ వేడుక కార్యక్రమంలో సోమవారం కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆమెను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,ఆవుల తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం శివరామరెడ్డి శివరామిరెడ్డి ,కసిరెడ్డి శ్రీనివాసులు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,ఆవుల నారాయణరెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, వైసిపి నాయకులు గొబ్బెల్ల శ్రీను, సుధీర్,భరత్,ఆదినారాయణ కసిరెడ్డి సాయి, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుంది

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కామెంట్స్.




హసన్ పర్తి మండలం /నవంబర్ 11(జనం రిపోర్టర్): నిన్న మా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఉద్యమం లో పోరాటం చేసిన నేత, 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కేటీఆర్ పై అవాకులు చెవాకులు పేలుతున్నారు మా నాయకుడు మేము తెలంగాణ కోసం పోరాడాం జైలు జీవితం గడిపాం మమ్మల్ని విమర్శిస్తున్న వారు ఎందుకు జైలుకు వెళ్లారో ప్రజలందరికీ తెలుగు నిన్న పార్టీ కార్యాలయంలో కేవలం కాంగ్రెస్ గత ఏడాది హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ గురించి అడగడం జరిగింది కాంగ్రెస్ 420 హామీలు, 6 గ్యారెంటీ లు ప్రజలకు ఇచ్చింది.బీసీలకు వరాలు జల్లి.బీసీల ఓట్లు దండుకొని ఇప్పుడు బీసీలకు అన్యాయం చేస్తోంది




స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్కు మంగళపాడాలని చూస్తోంది అవినీతి, దోపిడి కి కేరాఫ్ కాంగ్రెస్ వారి పాలన గురించి మాట్లాడితే.తట్టుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన అన్నారు.కానీ ప్రతీకార పాలన చేస్తున్నారు. ముఖ్యమంత్రి నుంచి గల్లీ లీడలర్ల దాకా ప్రతిపక్ష నాయకులపై స్థాయిని మరిచి సిగ్గు మాలిన ప్రకటనలు చేస్తున్నారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని సోదరులు రాజేందర్ రెడ్డి.వ్యక్తిగత దూషణలకు, దాడికి దిగుతున్నాడు బీసీల రిజర్వేషన్ ఏమైంది, బీసీ బంధు, దళితబంధు, రైతుబంధు, ఇలా హామీల అమలు ఏమైంది మేము సంస్కారం, సంప్రదాయం కలిగిన వ్యక్తులం విమర్శలకు హద్దు ఉంటుంది ప్రశ్నిస్తే మూసిలో కలిపేస్తాం. బుల్డోజర్లతో తొక్కిస్తాం.చావు అంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు ప్రజలు కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను గమనిస్తున్నారు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతుంది. కాంగ్రెస్ నాయకుల అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. కేసులకు, అరెస్టులకు బెదరం. పార్టీ ఆఫీసు గురించి కోర్టు పరిధిలో ఉంది అయినా మాట్లాడుతున్నారు కూల్చుతారా కూల్చండి. మేము సహనంతో ఉన్నాం. తేల్చుకుంటాం. ఇంకా సహనం తో మాట్లాడుతున్నాం ఇంటింటి సర్వే చేస్తున్న క్రమంలో అధికారులను ప్రజలు తిడుతున్నారు బీసీలకు కేటాయిస్తామన్న లక్ష కోట్ల బడ్జెట్ ఏమైంది.7 వేల కోట్లే ఎందుకు కేటాయించారు 20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయింది కాంగ్రెస్లోని సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి లాంటి వారు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్నారు. నిరంతరం ప్రజా సమస్య లపై మాట్లాడుతాం , కొట్లాడుతాం ప్రజల పక్షాన పోరాడుతాం ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజలకు మంచి చెయ్ బీసీ, దళిత బంధు ఏమైందన్న మా ఎమ్మెల్యే పై దాడి చేస్తారా మీ మేనిఫెస్టో, మీరు ఇచ్చిన డిక్లరేషన్ల అమలు ను ఎప్పుడని అడుగుతాం కేసీఆర్ ని మైమరపించే పాలన చేయండి, కాంగ్రెస్ నాయకుల పాలనను ప్రజలు గమనిస్తున్నారు 10 నెలల పాలన చూసి చెంపలు వేసుకుంటున్నారు. కేటీఆర్ కి ప్రజలనుంచి అసాధరణ స్వాగతం లభించింది అన్ని వర్గాల వారు వారి బాధలు చెప్పుకున్నారు. ప్రతీకారం మాని పాలనపై దృష్టి పెట్టండి భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి కామెంట్స్. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్న సంధించారు బీసీ డిక్లరేషన్ అడిగాం అడిగితే సమాధానం చెప్పాలి బలహీన వర్గాలకు ఎం చేశారో చెప్పాలి ముదిరాజ్, యాదవ్ లకు ఎం చేశారో చెప్పాలి స్థాయి తప్పి విమర్శలు చేస్తున్నారు సమగ్ర సర్వేను స్వాగతిస్తున్నాం సర్వేలోని ప్రశ్నలు అభ్యంతరకరంగా ఉన్నాయి అధికారుల ను ప్రజలు ప్రశ్నిస్తున్నారు కాంగ్రెస్ నాయకులు చిలక పలుకులు పలుకుతున్నారు 2014 సమగ్ర సర్వే పై రేవంత్ ఏమీ మాట్లాడాడు నాడు వివరాల సేకరణపై నాడు ఒక మాట నేడు ఒక మాట ద్వంద దోరణి సరి కాదు. నాడు రేవంత్ రెడ్డి మాటలకు నేడు వారు వారి నాయకులు ఎం సమాధానం చెబుతారు ప్రజలకు హామీలు ఇచ్చింది నిజమా కాదా 6 నెలల్లో చేస్తాం అన్నారు పాలనలో కాంగ్రెస్ వైఫల్యం చెందింది ముఖ్యమంత్రి నుంచి గల్లీ నాయకుల వరకు ఎదురు దాడి చేస్తున్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురైవుతోంది పుట్టినరోజు సంతోషం గా ఉండాలని కానీ కెసిఆర్ ఎందుకు విమర్శిస్తున్నారు. మంచి చేసినందుకా అహంకారం ఎందుకు ఎన్నికల వాగ్ధనాలు పక్కకు పెట్టి. మూసి అంటున్నావు మరి మేనిఫెస్టో లో ఉందా మూసి మేనిఫెస్టో ఉన్న వాటి సంగతి ఏంటి మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.మద్దతు ధరకు పత్తి కొనడం లేదు బోనస్ బోగస్ ఎంత ధాన్యం కొన్నారు రైతులకు అన్యాయం చేస్తున్నారు బోనస్ ఎగొట్టచ్చని చూస్తున్నారు. దృష్టిని రైతులు, ప్రజలు పై పెట్టండి కార్యక్రమంలో కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, ఖలీల్, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, మైనారిటీ నాయకులు ఖుద్దూస్, నయీమొద్దీన్, షఫీ, మహమూద్, నాయకులు రామూర్తి,జానకిరామ్, వెంకన్న, విద్యార్థి నాయకులు, ప్రశాంత్, వీరు, మహేష్ రఘు, దేవి, రాజు, అరవింద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం ఎంపీటీసీ నాలీ శ్రీను



జీలుగుమిల్లి/నవంబర్ 11(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పి . అంకంపాలెం ఎంపీటీసీ నాలి శీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.94 లక్షల కోట్లతో పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల స్వర్ణాంధ్ర కల సాకారం చేయడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించడం అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కీలకమైన పాఠశాల విద్యాశాఖకు తగిన ప్రాధాన్యం కల్పించడాన్ని స్వాగతించారు. కీలకమైన నైపుణ్యాభివృద్ధి శాఖకు నిధులు కేటాయించడం వల్ల ఉద్యోగ ఉపాధి కల్పన మెరుగుపడుతుందని తెలిపారు. వ్యవసాయ రంగం, జలవనరుల శాఖ, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఇంధనరంగం , పర్యావరణ అటవీశాఖ, యువజన, పర్యాటక, సాంస్కృతిక, పోలీసు శాఖకు నిధుల నిధుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.


గౌ॥ శ్రీ చిర్రి బాలరాజు గారు, పోలవరం శాసన సభ్యులు

# 28 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్....




రామగుండం/నవంబర్ 11(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో పనిచేస్తున్న 1996 బ్యాచ్ లో ఎంపికైన ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు ఈరోజు తో 28 సంవత్సరాల పోలీస్ సర్వీస్ పూర్తయిన సందర్భంగా, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిపి అధికారులతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన పోరెడ్డి మహేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం నవంబర్ 11 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల పరిధిలోని సీతా నాగారం గ్రామానికి చెందిన సూదుల మోహన్ రెడ్డి మరణించగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం లోని సీతా నాగారం గ్రామానికి వెళ్లి సూదుల మోహన్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి వారి కుటుంబాన్ని ఓదార్చి. సానుభూతి తెలియజేసిన హసన్ పర్తిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి, ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కూకట్ల రమేష్, మాజీ సర్పంచ్ దావా రవి,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయనికి వెండి శఠ గోపురం బహుకరించిన జీను పెద్ద రాంబాబు



కాకినాడ జిల్లా ,జగ్గంపేట /నవంబర్ 11(జనం రిపోర్టర్): జగ్గంపేట మండలం సీతానగరంలో నిర్మాణం అవుతున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి రావులమ్మ తల్లి గుడి ధర్మకర్త జీను పెద్ద రాంబాబు, వారి కుమారుడు జీను వెంకటేష్ వెండి శఠ గోపురం బహుకరించారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి కమిటీ పెద్దలు ఈర్పిన వెంకట శ్రీనివాస్ కి అందించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో గ్రామ పెద్దలు సహకారంతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి నిర్మాణం పూర్తయిందని నవంబర్ 17వ తేదీ విగ్రహా ప్రతిష్ట ఆలయ ప్రారంభోత్సవం, భారీ అన్న సమారాధన జరుగుతాయని తెలియజేశారు. ఈ ఆలయానికి వెండి శఠ గోపురం అందించిన జీను పెద రాంబాబు కి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు సింగం ఫణీంద్ర, ఆముదాల బుల్లి రాజు, చుంద్రు సాయి వీర కృష్ణ, సందళ్ల శివ సాయి కుమార్ తదితరులుపాల్గొన్నారు.



# మహిళల భద్రత, రక్షణ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె



కాకినాడ జిల్లా, జగ్గంపేట /నవంబర్ 11(జనం రిపోర్టర్): మహిళల భద్రత,రక్షణ పై సోమవారం ఉదయం జగ్గంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హై స్కూల్ హెచ్ఎం టీవీఎస్ రంగారావు అధ్యక్షతన జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు ఆధ్వర్యంలో ఉమెన్ పోలీస్, మహిళా రక్షక్ బృందాలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట సీఐ వై ఆర్ కె , జగ్గంపేట ఎంఈఓ-2 ఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఫోక్సో చట్టాలు, మహిళా భద్రత మరియు రక్షణకు సంబంధించిన చట్టాలపై క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు ఏ విధమైన సహకారం కావాల్సిన %ణఖుశ్రీ% 100 లేదా జగ్గంపేట సీఐ 9440796529, ఎస్పై 9440796569 కు ఫోన్ చేసి మహిళా రక్షక్ సహకారం, సేవలు పొందవచ్చని తెలియజేశారు.టీజింగ్ పై విద్యార్థులకు వివరించారు. తోటి విద్యార్థిని విద్యార్థుల పట్ల ర్యాగింగ్ కు పాల్పడడం చట్ట వ్యతిరేకమని అటువంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఆన్లైన్, సైబర్ మోసాలు, నేరాల పట్ల వివరించారు. ఫేస్బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో ఫేక్ అకౌంట్లో వచ్చే మెసేజ్లకు ఏ ఒక్కరూ స్పందించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలనీ మీకు వాటి ద్వారా వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదనీ. యువత అంతా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా మీ యొక్క యువత సెల్ఫోన్లో ఆన్లైన్ గేమ్లు , బెట్టింగ్ ల జోలికి వెళ్ళరాదని సూచించారు. మీరంతా కేవలం చదువుపై మాత్రమే దృష్టి సాధించి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అదేవిధంగా మైనర్ బాలురు బైక్లను నడపవద్దని సూచించారు. మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మీ కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనం, కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని మీరు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మీ యొక్క హై స్కూల్ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున ఉదయం పాఠశాలకు వెళ్లేటప్పుడు పాఠశాల ముగిసిన తర్వాత తిరిగి మీ ఇంటికి చేరుకునే సమయంలో పూర్తిస్థాయిలో రోడ్డు భద్రత నియమాలు పాటించి, జాగ్రత్తగా వరుస మార్గంలో సర్వీస్ రోడ్డుకు పక్కనుంచి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఉస్మారా బేగం, సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ కృష్ణ మోహన్, వి ఎస్ మూర్తి సుమారు 700 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## ఉన్నత ఉద్యోగులూ.. నెలకొక సారైనా ఊర్లకు వెళ్లండి..

### సీఎం కీలక సూచన



**హైదరాబాద్, :** నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. "లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. దీపావళికి అందరూ చుచ్చుబుడ్డిలు వెలిగిస్తే.. కొంతమంది సారా బుడ్డిలు ఓపెన్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు డ్రగ్స్ తీసుకునే నిబంధనలు అతిక్రమిస్తుంటే వాళ్ళనీ ప్రోత్సహిస్తున్నారు.. వాళ్ళనీ ఏమనాలి. మన పిల్లలు వ్యసనాలకు అలవాటు పడితే ఎంత డబ్బు ఉన్న ఉపయోగం లేదు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు." అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కొంతమంది దీపావళి రోజు సారా బుడ్లతో దీపావళి పండుగ జరుపుకుంటున్నారని.. వారిని సామాజిక బహిష్కరణ చేయాలని సీఎం మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి ఇటువంటి వారు ఆదర్శమా.. శ్రీకాంతాచారీ, ఇషాంత్ రెడ్డి వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలా..? ఆలోచించాలన్నారు. "పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం త్వరలోనే వారు అందుకుంటారు తెలంగాణ సమాజం ఏం కోల్పోలేదు. నిన్ను మరిచిపోయింది. బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం." అని సీఎం తెలిపారు.

## టెన్షన్.. టెన్షన్.. అమీన్ పూర్‌కు చేరుకున్న హైడ్రా బృందం..





**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతుంది. గత కొద్ది రోజులుగా కూల్చివేతలను పక్కన పెట్టిన హైడ్రా మళ్లీ ఆక్రమిత నిర్మాణాలపై విరుచుకుపడుతోంది. హైడ్రా బృందం సోమవారం అమీన్ పూర్‌కు చేరుకుంది. జేసీబీలు, డిజాస్టర్ టీంతో సహా పటేల్ గూడకు అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా అధికారులు చేరుకున్నారు. పటేల్ గూడ గ్రామ పంచాయతీ పరిధి గతంలో సర్వే నంబర్ 12 లో కూల్చివేతలు ప్రారంభించింది. కూల్చివేసిన శిథిలాలను తొలగిస్తారా?.. లేక మరిన్ని ఇండ్లను కూల్చి వేస్తారా అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 22న కూడా గారెడ్డి జిల్లా అమీన్?పూర్?లోనూ అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. పటేల్?గూడ, కిష్టారెడ్డిపేట ప్రాంతాల్లో 28 నిర్మాణాలను నేలమట్టం చేశారు. వాటిలో 25 విల్లాలు, మూడు అపార్ట్?మెంట్లు ఉన్నాయి. కూల్చివేతలు రాత్రింబవళ్లు కొనసాగాయి. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన జనాలను పోలీసులు అక్కడి నుంచి పంపించేశారు. ఈ సందర్భంగా వారంతా అధికారులతో వాగ్వాదానికి దిగారు. అర కిలో మీటర్ దూరంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు.. కూల్చివేతల వైపు ఎవరూ వెళ్లకుండా అడ్డుకున్నారు.

## ప్రియాంకా గాంధీకి రాహుల్ ఛాలెంజ్..!



వయనాడ్: వయనాడ్ ఉప ఎన్నికకు సమయం సమీపిస్తోంది. మరోసారి ఆ స్థానాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఈ స్థానం నుంచి బరిలోకి దిగిన పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా గెలుపు కోసం రాహుల్ గాంధీ ప్రచారం చేస్తున్నారు. వయనాడ్‌ను ఉత్తమ పర్యటక ప్రదేశంగా మార్చాలని రాహుల్ ఆమెకు ఛాలెంజ్ చేశారు. "రాజకీయాలకు అతీతంగా వయనాడ్‌కు నా హృదయంలో గొప్ప స్థానం ఉంది. ఇక్కడున్న ప్రతి ఒక్కరికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నా. ఈ ప్రాంత అందాలను ప్రపంచానికి చూపించాలి. ఉత్తమ పర్యటక ప్రదేశంగా మార్చాడానికి ప్రియాంక కృషి చేయాలి. ఎవరైనా కేరళ వస్తే మొదట ఈ ప్రాంతమే గుర్తుకు రావాలి. కాబోయే ఎంపీ ఇది ఛాలెంజ్‌గా తీసుకోవాలి. ఈ ప్రాంతానికి మంచి జరిగితే.. అది నాకెంతో సంతోషానిస్తుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలీ సీట్లలో రాహుల్ గాంధీ గెలుపొందిన సంగతి తెలిసిందే. వయనాడ్‌ను వదులుకోవడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ స్థానం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ తొలిసారి అడుగు పెట్టారు. విజయం సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. నవంబరు 13న పోలింగ్ జరగనుంది.

## బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ బాండ్లను ఏం చేద్దాం?




**అమరావతి,:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్ కే రోజా పెదవి విరిచారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ మరోసారి మహిళలను మోసం చేశారని రోజా విమర్శించారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా సూపర్ చీట్స్‌గా మారిపోయిందని ఆరోపించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ లోనే చంద్రబాబు మోసం బయటపడిందని ధ్వజమెత్తారు. 19 నుంచి 59 సంవత్సరాల వయస్సున్న మహిళలందరికీ ప్రతి నెలా 1,500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని, దీనివల్ల ఏడాదికి 18,000 ఇచ్చినట్టవుతుందని గొప్పగా ప్రచారం చేసిన చంద్రబాబు- పవన్ కల్యాణ్.. దీనికి బడ్జెట్‌లో నిధులు కేటాయంచకపోవడం మోసం కాదా? రోజా ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచి, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నిరుద్యోగ యువతీ, యువకులకు నెలకు 3,000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రచారం చేశారని, దీనికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి అయినా కేటాయించకపోవడం దగా కాదా? అని నిలదీశారు. ఎన్నికల్లో గెలవగానే మహిళలకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, మేనిఫెస్టోలో సైతం దీన్ని పొందుపరిచారని రోజా గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పథకానికి నిధులే ఇవ్వలేదని, ఇది మోసగించడం కాదా? అని చెప్పారు. తల్లికి వందనం పథకానికి కేటాయించాల్సిన నిధుల్లో సగానికి పైగా కోత పెట్టారని రోజా మండిపడ్డారు. అలాగే- సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఈ ఏడాది రెండు సిలిండర్లకు ఎగనామం పెట్టడం మోసం కిందికి రాదా అని రోజా నిలదీశారు. 50 సంవత్సరాలకే మహిళలకు పెన్షన్ ఇస్తాం అని ఎన్నికల్లో చెప్పి, ఓట్లు వేయించుకున్నారని, ఈ బడ్జెట్‌లో ఆ ప్రస్తావన ఏదీ అని చెప్పారు. రైతులకు ఏడాదికి 20,000 రూపాయల పెట్టుబడి సహాయం ఇస్తామని, ఈ లెక్కన బడ్జెట్‌లో 10,000 కోట్ల రూపాయలను కేటాయించాల్సింది పోయి 4,500 కోట్ల రూపాయలే ఇవ్వడం రైతులను మోసం చేసినట్టు కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్లేయించుకున్న చంద్రబాబు- పవన్ కల్యాణ్ ఇంటింటికీ ఇచ్చిన బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ బాండ్లను ఇప్పుడు ఏం చేసుకోవాలని, ఆ చెల్లని బాండ్లపై ఇప్పుడు ప్రజలు చీటింగ్ కేసులు పెట్టాలా అని రోజా అన్నారు.

# భారత్‌లోకి 'మస్క్'కి మార్గం సుగమం



భారత పారిశ్రామిక, వాణిజ్య రంగంలోకి అపర కుబేరుడు ఎలాన్‌మస్క్ ప్రవేశించడానికి ఇప్పుడు తగిన వాతావరణం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్రాడ్‌బాండ్ మార్కెట్ లోకి తన టెస్లా, స్టార్‌లింక్ బిజినెస్ వెంచర్లను తీసుకురావాలని ఎలాన్ మస్క్ గత కొంతకాలంగా ఉవ్విళ్లూరుతున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ అఖండ విజయం సాధించడం ఎలాన్ మస్క్‌కు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టయింది. ఒక విధంగా ట్రంప్ విజయానికి పరోక్షంగా ఎలాన్ మస్క్ ఆర్థికంగా, ప్రజాదరణ సమీకరణగా దోహదపడ్డారని చెప్పవచ్చు. ట్రంప్ గెలిస్తే ఎలాన్ మస్క్‌కు అత్యంత ఉన్నతమైన పదవిని కట్టబెడతారన్న అంచనాలు కూడా వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ పలుకుబడిని ఉపయోగించుకుని భారత్ మార్కెట్‌లోకి ఎలాన్ మస్క్ ప్రవేశించడానికి మార్గాలు సుగమం చేసుకుంటారని వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారత్‌లో తమ వెంచర్లను ప్రారంభించాలని ఎలాన్‌మస్క్ గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, భారత ప్రభుత్వ విధానపరమైన మద్దతు తగినంతగా లభించడం లేదు. ఉదాహరణకు టెస్లా ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమను భారత్‌లో ప్రారంభించాలని కొన్నేళ్ల క్రితం ఆయన ప్రయత్నించారు. కానీ దిగుమతి సుంకం భారీగా విధించే పరిస్థితి ఎదురుకావడంతో తన ప్రయత్నానికి ఆటంకం ఏర్పడింది. స్వదేశీ సంస్థలు టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా తీవ్రంగా మస్క్ ప్రయత్నాన్ని ప్రతిఘటించాయి. టెస్లా విషయంలో ఎలాంటి ఉదారత చూపవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. అయితే మరోవైపు భారత ప్రభుత్వం స్థానికంగా టెస్లా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు మస్క్‌తో మంతనాలు జరుపుతుండటం ప్రత్యేకించి గమనించవలసిన విషయం. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలాన్ మస్క్ టెస్లా కార్ల తయారీకి సముచితమైన సహాయం అందించేందుకు వీలుగా దిగుమతి సుంకం సరళం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. రూ.30 లక్షల కన్నా విలువైన కార్లకు రెండు మూడేళ్ల పాటు దిగుమతి సుంకంలో రాయితీ కల్పించాలని భావించింది. దీనివల్ల భారత్‌లో ఉపాధి అవకాశాలు లభించడమే కాక, ఎలక్ట్రిక్ వాహనాల ధరలు దేశంలో తగ్గుతాయని భావించింది. 2024లో గుజరాత్‌లో నిర్వహించిన ఇవి మార్కెట్ సందర్భంగా ఎలాన్ మస్క్ తన ప్రణాళికలను ప్రకటించాలని అనుకున్నారు. కానీ తుది నిర్ణయం ఖరారు కాలేదు. ఇదివరకటి సమాచారం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్‌లో ఎలాన్ మస్క్ భారత్‌ను సందర్శించి ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ కావలసి ఉంది. దేశంలో ప్రారంభించనున్న కొత్త ఫ్యాక్టరీ కోసం పెట్టుబడులు, ఇతర అంశాలపై తన ప్రణాళికలు ప్రకటించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా స్థానిక తయారీ పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టే విదేశీ సంస్థలు తయారు చేసే ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు చాలా వరకు తగ్గించే యోచనలో ఉంది. అయితే ఇంతవరకు నిర్దిష్టమైన ఒప్పందం ఏదీ కుదరక అస్పష్టంగా తయారైంది. ఇదే విధంగా ఎలాన్ మస్క్ తన శాటిలైట్ బ్రాడ్ బాండ్ సర్వీస్ సంస్థ 'స్టార్‌లింక్'ను భారత్‌లో ప్రారంభించాలన్న అత్యంత ఆసక్తితో ఉన్నారు. ఈమేరకు స్పెక్ట్రమ్ నుంచి వసూలు చేసే తక్కువ ఛార్జీల మాదిరిగా స్టార్‌లింక్ వార్షిక ఆదాయంపై కేవలం 1 శాతం మాత్రమే నామమాత్రపు ఫీ వసూలు చేయాలని టెలికమ్ రెగ్యులేటర్ వద్ద ప్రతిపాదించారు. కానీ ఈ ప్రతిపాదనను రిలయన్స్ జియో వ్యతిరేకించింది. సంప్రదాయ టెలికమ్ బిజినెస్‌కు స్టార్‌లింక్ నుంచి శక్తివంతమైన ముప్పు ఎదురవుతుందని జియో ఆందోళన వెలిబుచ్చింది. అయితే ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎ టీమ్‌లో ఒక భాగంగా ఎలాన్ మస్క్ స్థానం పొందే అవకాశం ఉన్నందున తన పారిశ్రామిక, వాణిజ్య వ్యవహారాల్లో చర్చలు జరిపే ఉన్నత హోదా మస్క్‌కు ఉంటుందని పారిశ్రామిక నిపుణులు అంచనాగా చెబుతున్నారు. ఇంతవరకు అమెరికా నుంచి మరో వాణిజ్యవేత్తగా ఉన్న మస్క్, ట్రంప్ కీలక వ్యవహారాల్లో అత్యంత ప్రాధాన్యత గలిగిన సూత్రధారిగా నిలదొక్కుకున్నారని అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ తిరిగి ఎన్నిక కావడంతో పరిణామాల్లో చాలా మార్పు వచ్చింది. స్వదేశీ అమెరికా వాణిజ్యరంగానికి ప్రయోజనం కలిగించేలా నిర్ణయాలు తీసుకోవడంలో ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తారన్న పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. అందువల్ల భారత్ నుంచి వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విదేశీ సంస్థలకు సరళమైన నిబంధనలు డిమాండ్ చేయడంలో ఎలాన్ మస్క్‌కు ట్రంప్ గట్టి మద్దతు ఇస్తారని భావిస్తున్నారు. ట్రంప్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి పూర్తిగా సర్వశక్తులు మస్క్ ఒడ్డిన ఫలితంగా తన కంపెనీలు టెస్లాతో సహా స్టార్‌లింక్‌లకు భారత్‌తో అనుసంధానం సరళం అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని వాణిజ్య రంగ వ్యూహకర్త లియోడ్ మెథియాస్ అభిప్రాయపడుతున్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి..!!

### ఫార్మా విలేజ్ భూసేకరణకు వచ్చిన కలెక్టర్..!!
### కారు అద్దాలు ధ్వంసం, పలువురికి గాయాలు..!!
### 144 సెక్షన్ విధించిన పోలీస్ శాఖ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: బోరాంస్పేట్ నవంబర్ 11( జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు, పోలీసులపై దాడి చేసిన సంఘటన వికారాబాద్ జిల్లా, దుద్యాలయం మండల పరిధిలోని లాగచెర్ల లో చోటు చేసుకుంది. సోమవారం ఫార్మా విలేజ్ కంపెనీ భూసేకరణలో భాగంగా దుద్యాల్ మండలం లగచర్ల గ్రామ ప్రజలతో చర్చించేందుకు కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు రెవెన్యూకలెక్టర్ లింగ నాయక్, సబ్ కలెక్టర్ శంకర్ ప్రసాద్, కూడా



ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి వెళ్లారు. ప్రజలు గో బ్యాక్ ఫార్మా కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ, దాడికి దిగారు. అక్కడ నుంచి కలెక్టర్ వెళ్తున్న కలెక్టర్ వాహనంపై వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పై దాడి చేశారు, దాడిలో గాయపడ్డ వెంకట్ రెడ్డి పొలాల వెంట పరిగెత్తాడు, కొడంగల్ మండల తాసిల్దార్ విజయ్ కుమార్ కారును ధ్వంసం చేశారు, విషయం తెలుసుకున్న పరిగి డిఎస్పి కరుణాకర్ రెడ్డి, కొనంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి పోలీస్ బలవలతో కూడా అధికారుల్ని వాహనంలో తరలించారు. పోలీసులు భారీగా మోహరించడంతో పరిస్థితిఅదుపులోకి వచ్చింది. అంతకుముందు రైతులు లాగచర్ల గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ ఎట్టి పరిస్థితుల్లో ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదన్నారు. కాగా పోలీసులు ఆ గ్రామంలో 144 సెక్షన్విధించారు.

### దాడిగర్వనియం :ట్రేస

కలెక్టర్ తో పాటు ఇతర అధికారులపై దాడి చేయడం గర్వనీయమని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అభిప్రాయం పడింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, కె గౌతం కుమార్, మాట్లాడుతూ... ఇలాంటి చర్యల వల్ల ఉద్యోగాలు తీవ్ర భయ ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా మెజిస్టిక్ గా అత్యున్నత కలెక్టర్ పైన దాడి చేస్తే కింది స్థాయి ఉద్యోగులమైన మామ్ పరిస్థితి ఏమిటని.. కొడంగల్ దుద్యాల మండలంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ... సోమవారం సాయంత్రంజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ట్రెస్సా ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని శాఖలు అధికారులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఫార్మా విలేజ్ కోసం భూసేకరణలు భాగంగా కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం లగాచెర్ల గ్రామంలో రైతులతో మాట్లాడడానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్ లింగ నాయక్, కాడ ప్రత్యేక అధికారి స్థానికం మండల ఎంఆర్ఓ రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లగా... కలెక్టర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామం ప్రజలు చట్ట విరుద్ధంగా అధికారులపై దాడికి దిగారు అక్కడితో ఆగకుండా కలెక్టర్, అధికారులు చివరికి పోలీసులు సైతం అక్కడి నుంచి కారులో తప్పించుకొని పారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే కలెక్టర్పై గ్రామస్తులు దాడి చేసే సమయంలో కలెక్టర్కు సెక్యూరిటీగా పోలీసులు కూడా లేకపోవడంతో ఎస్పీ నారాయణరెడ్డి విచారణకు ఆదేశించినట్లు తెలుస్తుంది. జిల్లాలోకలెక్టర్కే భద్రత లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



### పెన్.. డౌన్కు పిలుపునిచ్చిన ట్రెస్సా.....

జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ అదనపు కలెక్టర్ లింగ నాయక్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం సాయంత్రం.. ట్రెస్సా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నిరాశనం చేపట్టారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, వారికి జీవిత ఖైదీ విధించే విధంగా విధులు బహిష్కరిస్తున్నామని వెల్లడించారు. మంగళవారం నుంచి ప్రభుత్వ కార్యాలయాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్యాలయాల దగ్గరకు వెళ్లిన కార్యాలయం తాళాలు తీయకుండా పెన్ డౌన్ కార్యాలయాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు ముఖ్యమంత్రి, స్పీకర్ సొంత జిల్లాలో పరిస్థితి ఇలా ఉంటే మేముఉద్యోగాలు ఎలా చేయాలని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరాశన ఆపేది లేదనిఅన్నారు. ఉద్యోగాలు పోయిన వెనకడుగు వేయమని స్పష్టం చేశారు.

### రైతులు మా పై దాడి చేయలేదు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్....

దుద్యాల మండలంలో జరిగిన దాడిపట్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మాపై రైతులు ఎలాంటి దాడి చేయలేదని. అక్కడికి ఇతర వ్యక్తులు వచ్చి ఏదో కొంత తెలియని పరిస్థితులు క్రియేట్ చేశారు అనుకోకుండా జరిగిన సంఘటనఅది.దయచేసి దాన్ని సంబదించవద్దు. రైతులు మాట్లాడటానికి ఎక్కడికి రమ్మని పిలిచరు అంటూ కలెక్టర్ కార్యాలయం నుంచి. వచ్చిన ఆదేశాలు ఉండవచ్చునని చర్చ నడుస్తుంది. సీఎం సొంత జిల్లా కావడంతో సమస్య పెద్దది కాకుండా సద్దుమణిగించే ప్రయత్నం చేస్తున్నట్టు ప్రతిపక్ష నేతలు చర్చించుకుంటున్నారు. సోమవారం ఈ సంఘటన జిల్లాలో హై టెన్షన్ వాతావరణన్ని తలపించింది. గ్రామంలో ఫార్మా విలేజ్ కోసం



భూములు ఇచ్చే రైతులతో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక తాసిల్దార్ తో కలిసి కలెక్టర్, తాండూర్ సబ్ కలెక్టర్ కూడా అధికారి కూడా వచ్చారు. లాగచర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అధికారులు గ్రామ సభను పెట్టారు. గ్రామసభ వద్ద భారీగా పోలీసులు ముహరించారు. ఊరి బయట చర్చలకు ఏర్పాటు చేయడంపై రైతులు అసభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామసభ వద్ద ఇద్దరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ గ్రామానికి వెళ్లారు. కలెక్టర్ గ్రామానికి రాగానే రైతులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ వెనక్కి వెళ్ళాలని కారుపై రాళ్ల విషయాలు. దీంతో కారు అద్దాలు పగిలాయి. దీంతోపరిస్థితి ఉద్రికంగం మారింది. అధికారులు కారులో బయలుదేరి వెళ్లారు. కారులోవెళుతున్న కూడా ప్రజలు శాంతించకుండా రాళ్లదాడిని ఆపలేరు. ఈ క్రమంలో ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి కి గాయాలయ్యాయి ప్రజల మధ్య పరిగెత్తుకెళ్ళి బయటకు వచ్చారు ఈ సంఘటన జిల్లాలో హై టెన్షన్ గా మారింది. కలెక్టర్పై జరిగిన సంఘటనను రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై రాళ్లతో విసిరిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## వికారాబాద్ అడిషనల్ కలెక్టర్, కదా ఛైర్మన్ మరియు ఇతర అధికారులపైన దాడిలో ప్రత్యేక్షంగా గాని పరోక్ష్యంగా గాని పాల్గొన్న వారిని ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: దుద్యాల నవంబర్ 11 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, కాడ చైర్మెన్ వెంకట్ రెడ్డి మొదలగు అధికారులపైనా దాడి జరిగిన సంఘటనపైన మల్టీ జోన్-2 , ఐ జి పి వి.సత్యనారాయణ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఐ జి పి మాట్లాడుతూ లగచర్ల మరియు పరిసరాల ప్రాంతాలలో టీజీ



%××జ% భూసేకరణ ప్రజా అభిప్రాయం కొరకు జిల్లా కలెక్టర్ ఇతర సిబ్బంది,పోలీస్ అధికారులు లగచెర్ల గ్రామానికి వెళ్ళి ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన మీటింగ్ స్థలంలో కలెక్టర్ మీటింగ్ లో ఉండగా బోగమోని సురేశ్ అనే వ్యక్తి కలెక్టర్ మరియు ఇతర అధికారులపైనా దాడి చేస్తే వాళ్ళు మళ్ళీ రారు అనే ఉద్దేశ్యం తో కలెక్టర్ ని గ్రామంలో చాలా మంది ఉన్నారు మీరు గ్రామం లోని వచ్చి వాళ్ళ అభిప్రాయం కూడా తీసుకోండి, వారు గ్రామంలో మీతో మాట్లాడటానికి వేచి చూస్తున్నారు అని కలెక్టర్ కి చెడు ఉద్దేశ్యంతో తెలిపి, కలెక్టర్ ని మరియు ఇతర అధికారులకు గ్రామంలోని తీసుకెళ్లి రాళ్ళతో, కర్రలతో దాడి జరిపించడం జరిగింది అని ఐ జి పి తెలిపినారు. ఇట్టి దాడి సందర్భంగా కడ చైర్మన్ వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తీవ్రంగా గాయపడడం జరిగింది. వికారాబా డిఎస్పి శ్రీనివాస్ రెడ్డికి స్వల్ప గాయాలు అయినవి. ఇట్టి దాడి సంధర్భంగా బాధితుల ఫిర్యాదు మేరకు బొమ్మరాజ్ పెట్ పోలీసు స్టేషన్లో 3 కేసులు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దాడిలో ప్రత్యేక్షంగా గాని పరోక్ష్యంగా గాని పాల్గొన్న వారిని ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి టెక్నికల్, ఎస్బిఐ మరియు ఇతర అధికారుల ద్వారా ఆధారాలు సేకరించి వారిపై చర్యలు తీసుకుంటాం. ఇట్టి దాడికి ఉసిగొల్పిన ఎంతటి వారు అయిన సరే ఉపేక్షించేది లేదు. ఇట్టి దాడిలో పాల్గొన్న వారిని వీడియోల ద్వారా గుర్తించామని, వాళ్ళ సెల్ ఫోన్ కాల్ డాటా ద్వారా వారిని ప్రేరేపించిన వారిని గుర్తిస్తున్నామని వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఐ జి పి తెలిపినరు. ఇట్టి ప్రెస్ మీట్ లో వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com